# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 5 సంచిక : 328 బుధవారం 09 - 10 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఉన్నత లక్ష్యాలను ఊరికే చేరుకోలేం



- ఉన్నత లక్ష్యాల చేరువలో ఊపిరి...శ్వాసాలను కూడా లెక్కచేయొద్దు
- అహోరాత్రులు కఠినంగా శ్రమిస్తేనే లక్ష్యాలను చేరుకోగలం
- శ్రమలో క్రమశిక్షణ ఉండాలి.. ఫలితంలో తదితరాలకు మేలు జరగాలి
- నేనొక్కడే అనే అహం వీడినప్పుడే సమాజంలో గొప్పవాళ్ళమవుతాం
- పేదోడి ఉనికిని పసిగట్టనోడు ఏ లక్ష్యం ఎంచుకున్న నిరూపయోగమే
- వ్యవస్థలు పదికాలాలపాటు పదిలంగా ఉండాలంటే కఠినమైన సాహసాలు తప్పవు
- మహనీయుల జీవితాల్లో మరువలేని త్యాగాలున్నాయి
- ఒక్కోక్క మనిషి లక్షల కోట్లు సంపాదించడం జీవిత లక్ష్యమా?
- పేదోడికి బువ్వ... లేనోనికి ఇల్లు గొప్ప లక్ష్యాల్లో మరువలేనివి
- సమాజ శ్రేయస్సుకు కఠోరంగా జీవితాలు త్యాగంచేయడం సాధ్యమేనా?
- అసాధ్యాలను సుసాధ్యం చేయాలంటే కరుడుగట్టిన నిందలు మోయాల్సిందేనా?
- ప్రాక్టికల్ గా ఏదైనా మాట్లాడగలం.. థియరీగా నిరూపించాలంటే ప్రాణ త్యాగమైనాచేయాలా?
- మహనీయుల అంత గొప్పోళ్ళం ఊరికే 'కాలెం'
- సమాజంలో లక్ష్యచ్ఛేదన విచారణకు విలువలులేవు డాక్టర్ బరిగెల శివ



**హైదరాబాద్, జై భీమ్ డెస్క్:**

ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే కఠోరంగా శ్రమించాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. మనిషి పుట్టుక సామాన్యమైనదే కావచ్చు గాని చావు ఒక చరిత్ర సృష్టించాలన్నారు. సమాజంలో అధికమైన విమర్శలు ఎదుర్కొంటున్నామంటే పొరపాటులను అంగీకరించినట్టు కాదన్నారు. అదే కోణంలో సమాజంలో అధికంగా ప్రశంసలు పొందుతున్నామంటే గొప్పోళ్ళం కాకపోవచ్చు అన్నారు. నేటి సమాజంలో ప్రాక్టికల్ సామర్థ్యమైన పనుల మీద జనం ఎక్కువ మోజు చూపిస్తున్నారని తెలిపారు. థియరీకల్గా ప్రతి సమస్యను అద్యాయనం చేస్తూ, విచారించుకుంటూ ముందుకు సాగడం అనేది జీవితంలో" కత్తి "మీద సాములాంటిది అన్నారు. రాత్రికి రాత్రే మహనీయులము కావాలని కోరుకోవడం తెలివితక్కువతనమన్నారు. రాజకీయాల్లో ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులు ఉన్నారన్నారు. ఉద్యమాల్లో ఆత్మ బలిదానాలు చేసుకున్న ఉద్యమ వీరులది చరిత్రలో నిలిచిపోయిన త్యాగమన్నారు. కుర్చీల్లో కూర్చుని నీతులు వల్లించడం సర్వసాధారణంగా మారిపోతున్న నేటి దినాల్లో ఎంచుకున్న లక్ష్యాల మీద మక్కువ లేకుండా సమాజ శ్రేయస్సును వక్రీకరించడమే పనిగా పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఒక్కొక్క వ్యక్తి లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకోవడం ఏం లక్ష్యమో అర్థం కావడంలేదన్నారు. రాజకీయ శక్తులన్నీ వ్యాపారాలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరం వ్యక్తిగతమైన విలువలను కాపాడుకోవాలన్నారు.వ్యక్తుల విలువలు వాళ్ల విశ్వాసం, మూలసూత్రాలపై ఆధారపడితేనే జీవిత నడవడికలో ఎంచుకున్న పనిని కొనసాగిస్తూ జీవించగలగాలన్నారు. మన జీవితాలలో మనకు మనమే కటోరమైన పనిముట్లు సాధనాలుగా వాడబడుతూ సమయానుకూలంగా వ్యక్తిగతంగా మనల్ని మనం ప్రశ్నించుకోవడం గొప్ప లక్షణమన్నారు. మనం ఎంత పెద్ద స్థాయిలో ఉన్న మన వ్యక్తిగత స్వభావం సమాజంపై అంకితభావం చూపిస్తుందో లేదో ప్రతి నిమిషం పసిగట్టుకోవాలన్నారు. వ్యక్తిగత స్వభావాన్ని పరీక్షించుకోవడంలో మనకు మనమే సాటిగా నిలవాలన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేస్తున్న సైనికులను చరిత్ర ఏ రీతిగా గౌరవిస్తుందో రాజకీయ జీవితంలో దేశంకోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను కూడా చరిత్ర అదే రకంగా.. 6లో..

## ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి దసరా రోజున భూమిపూజ చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలకు ప్రత్యేక డిజైన్లు తయారు చేయించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి విద్యాబోధన, క్రీడలు, సినిమా థియేటర్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం సహా పలు వసతులతో భవనాల నిర్మాణం జరగబోతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇకపై ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉంటాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యా బోధన ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీల పిల్లలందరూ చదువుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సంబంధించి పెండింగ్ బిల్లులు రూ.114కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇకపై పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను ఏ నెలకు ఆనెలే అందజేస్తామని స్పష్టం.. 2లో..

## మంత్రి పొన్నం కీలక నిర్ణయం..

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



రవాణా శాఖలో రెండు మూడు సంస్కరణలు తీసుకువస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మోటారు వాహన చట్టంలో భాగంగా దేశంలో 28 రాష్ట్రాలు ఇప్పటికే సారథి వాహన్ పోర్టల్ అమలు చేస్తు న్నాయన్నారు. ఇంటర్ స్టేట్ రిలేషన్స్‌కు ఇబ్బంది వస్తుం డడంతో క్షేత్ర స్థాయిలో ఆర్టీవో డీటీవోలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ కూడా సారథి ఈ వాహన పోర్టల్‌లో చేరుతున్నట్లు చెప్పారు. జీవో 28 ద్వారా ఇది అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో వాహనాలకు సంబంధించి 15 సంవత్సరాలు మనం వాడే వాహనాలు , 8 సంవత్సరాలు ప్రైవేట్ వాహనాలు స్క్రాపి ంగ్ పాలసీ తీసుకురావడం జరిగిందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో అమలవుతున్న పాలసీలు అధ్యయనం చేసి ఇక్కడ అమలు చేసే దానిపై జీవో తీసు కొచ్చామని చెప్పుకొచ్చారు. వాహనాల చెకింగ్‌కు సరైన విధానం అమలు జరగడం లేదని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్ తీసుకొస్తున్నామన్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.8 కోట్లు ఖర్చు అవుతుందని... రాష్ట్రంలో 32 సెంటర్లు తీసుకొస్తున్నామని తెలిపారు.

## ప్రజలకు నష్టం జరగకుండా చూస్తా




**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, స్థానికులకు తాను అండగా ఉంటానని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ భరోసా ఇచ్చారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని సాయిబాబా ఆలయం వద్ద మూసీ పరీవాహక ప్రాంతవాసులతో మధు యాష్కీగౌడ్ సమావేశమయ్యారు. స్థానికులు మాట్లాడు తూ తాము ఇళ్లు కోల్పోతామేమోనని ఆందోళనను వ్యక్తం చేశారు. మధుయాష్కీ స్పందిస్తూ.. ఎవరూ భయపడవద్దని వారి చేతిలో చేయి వేసి ధైర్యం చెప్పారు. మూసీ ప్రక్షాళన, సుందరీకరణలో భాగంగా మూసీ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం అన్నివిధా లుగా ఆలోచిస్తుందన్నారు. మూసీ సుందరకరణ విష యంలో ప్రభుత్వం అన్ని విధాలుగా 2లో..

## రేవంత్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గురుకుల పాఠశాలలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.గురుకుల వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవగాహన లేదని ఆర్ఎస్పీ తీవ్రంగా విమర్శించారు. అందుకే 21 నియోజకవర్గాల్లో ఇంటిగ్రెటేడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెబుతున్నార న్నారు. కేవలం రూ. 25 కోట్లతో 2560 మంది విద్యార్థులకు ఒకేచోట భవనాలు ఎలా నిర్మిస్తారు? స్కూళ్లేమైనా కోళ్ల ఫారాలు అనుకుంటున్నారా? విద్యార్థులను కోడిపిల్లలను కుంటున్నారా? అసలు మీరెప్పుడైనా గురుకుల విద్యార్థుల వద్దకు వెళ్లారా? అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ ప్రభుత్వం సకల హంగులతో గురుకులాలను నిర్మించి అన్ని వర్గాల పిల్లలకు చదువుకొనే అవకాశం కల్పించిందని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ. 10 లక్షలు వెచ్చించిందని తెలిపారు. కానీ కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు గురుకులాల్లో సామాజిక న్యాయం పాటించలేదని, 666 స్కూళ్లల్లో కనీస వసతులు కల్పించలేదని సీఎం రేవంత్ అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే 662 గురుకులాల్లో మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో ఉన్నత చదువుల కోసం విద్యార్థులు విమానమెక్కితే.. ఇప్పుడేమో ముఖ్యమంత్రే 28 సార్లు స్పెషల్ ఫ్లైట్లలో ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. మంచి ఫ్యాకల్టీ కావాలని విద్యార్థులు అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్న తరుణంలో 2000 మంది ఉపాధ్యాయులను రాత్రికిరాత్రే తొలగించారని గుర్తుచేశారు. నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యారంగం అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఇంటిగ్రెటేడ్ స్కూళ్లపై అఖిలపక్షం నిర్వహించాలని, మేధావులు, నిపుణులతో చర్చించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఏం బాధపడకండి..

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**



విజయవాడ జాతీయ రహదారిపైన ఉన్న ట్రాఫిక్‌ను అదిగమించేందుకు పోచంపల్లి–మన్సూరాబాద్ వరకు ఉన్న పాత రోడ్డు తెరిపించే బాధ్యత నాదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆయన మన్సూ రాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి క్రీడా అధికారులు శ్రీ సాయినగర్‌కాలనీ వద్ద మూసి వేసిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ గతంలో ఉన్న పాత రోడ్డు మ్యాపును ఈటలకు చూపించారు. రోడ్డును మూసి వేయడం వల్ల కలు గుతున్న ఇబ్బందులను, ట్రాఫిక్ సమస్యలను ఎంపీకి వివరించారు. దాదాపు వంద సంవత్సరాలుగా ఉన్న రోడ్డును కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ (క్రిడా) ఏర్పాటుతో అధికారులు రోడ్డుకు అడ్డంగా గోడను కట్టి మూసివేశారని తెలిపారు. ప్రజలకు కలుగు తున్న అసౌకర్యంపై దాదాపు 30 సంవత్సరాలుగా పోరా టం చేస్తున్నామని నర్సింహారెడ్డి ఎంపీకి వివరించారు. అయినా అధికారులు స్పందించడం 2లో..

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



## ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యాబోధన

మొదటిపేజీ తరువాయి

చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పూర్తిస్థాయిలో విడుదల చేశామని, ఇకపై అందరికీ ప్రతి నెలా జీతాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు అన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. దసరా కంటే ముందే అన్ని రకాల పెండింగ్ బిల్లులు విడుదల చేయబోతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. మరోవైపు దసరా సందర్భంగా రైతులకు ఆయన శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అడిగిన రైతుకల్లా ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు భట్టి వెల్లడించారు. కావాల్సిన రైతులు 1912కు ఫోన్ చేసి సమస్యపై ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఏం బాధపడకండి..

మొదటిపేజీ తరువాయి

లేదని అన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. నగరానికి దూరాన్ని తగ్గించేదిగా ఉన్న మన్సూరాబాద్- పోచంపల్లి రోడ్డును కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తెరిపించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నా రు. ఈ రోడ్డును తెరిపించడం వల్ల విజయవాడ జాతీయ రహదారిపైన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. ఫోన్‌లో ఫారెస్టు అధికారులతో మాట్లాడారు. పాత రోడ్డును వదిలి రోడ్డుకు ఇరువైపుల గోడ ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్‌రెడ్డితో పాటు పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు నష్టం జరగకుండా చూస్తా

మొదటిపేజీ తరువాయి

ఆలోచిస్తుందన్నారు. నగరం లోపల మూసీ వేరని, చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ లాంటి శివారు ప్రాంతంలో వేరని పేర్కొన్నారు. చైతన్యపురి, కొత్తపేట, నాగోల్ ప్రాంతాలలో మూసీ చాలా విశాలంగా ఉందన్నారు. ఇళ్లు కోల్పోకుండా.. ఇళ్లులేని వైపు ఎక్కువగా భూసేకరణ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.ప్రజల సందేహాల నివృత్తికి ఇక్కడి ప్రాంత వాసులను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వద్దకు తానే తీసుకెళ్లి మాట్లాడిస్తానని స్పష్టంచేశారు. ప్రజలతో చర్చించకుండా, ఎవరి ఇళ్లు అన్యాయంగా కూల్చరు అని ఆయన పేర్కొన్నారు. మాజీమంత్రి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ఈ ప్రాంత చెరువులు, కుంటలు మింగేశారని మండిపడ్డారు. కబ్జాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపడతామని హెచ్చరించారు. చెరువులను చెరబట్టిన అక్రమార్కులపై విచారణ జరిపించడం ఖాయమన్నారు.

## ఆటో డ్రైవర్ స్థాయి నుండి విమానానం నడిపే స్థాయి వరకు



**జై భీమ్ న్యూస్(నాగపూర్)**

శ్రీ కాంత్ నాగపూర్‌కి చెందిన యువకుడుడు ఒకప్పుడు ఆటో డ్రైవర్ ఇప్పుడూ డ్రైవరే కాకుంటే ఇప్పుడు అతన్ నడిపే త్రీ వీలర్ ఆటో కాదు ఫ్లైట్. ఔను మీరు చదువుతున్నది నిజమే. 12వ చదువు ఆపేసిన అతనే ఇండియన్ ఎయిర్ లైన్స్ లో పైలట్. ఎలా? అంటే.. శ్రీకాంత్ పంత్వానే నాగ్ పూర్ లోని మురికివాడలో నివసించే వాడు. తండ్రి ఒక వాచ్ మెన్ ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువాపేసిన శ్రీకాంత్ ఇంటి అవసరాల కోసం ఒక కొరియర్ ఆఫీస్ లో డెలివరీ బాయ్ గా చేరాడు. అనుకున్న సమయానికి డెలివరీ చేయటానికి ఆటో డ్రైవింగ్ నేర్చుకున్నాడు కొన్నాళ్ళకి ఫైనాన్స్ లో ఒక ఆటో కొనుక్కున్నాడు కూడా. ఐతే ఒక డేలివరీ కి వెళ్లటం అతని జీవితాన్నే మలుపు తిప్పింది. ఒక రోజు అతను ఒక పార్సెల్ డెలివరీ కోసం ఎయిర్ పోర్ట్ కి వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ శిక్షణ పొందుతున్న క్యాడెట్లతో మాట్లాడినప్పుడు ఎయిర్ ఫోర్స్ లో ప్రవేశం లేకుండా కూడా పైలట్ అవచ్చూ అని తెలిసింది.. అప్పటివరకూ శ్రీ కాంత్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగులే పైలట్ ఔతారు అనుకునే వాడట. ఆ తర్వాత ఎయిర్ పోర్ట్ బయట టీ అమ్మే అతనితో జరిపిన సంభాషణ ద్వారా పైలట్ శిక్షణా కోర్స్ కి స్కాలర్ షిప్ ఉంటుందనే విషయం తెల్సింది. ఇక అతను ఆగదల్చుకోలేదు. తన ఆగిపోయిన చదువుని మళ్ళీ మొదలు పెట్టాడు. 12లో తన స్కాలర్ షిప్ కొసం కావాల్సిన అర్హత మార్కులపైనే అతని దృష్టి అంతా పాస్ అయ్యాడు పైలట్ శిక్షణా తరగతులకు హాజరయ్యే అర్హత సంపాదించి కోర్స్ లో జాయిన్ అయాడు కూడా. ఐతే మొదటినుంచీ మాతృ భాషలోనే చదివిన శ్రీకాంత్ కి ఇంగ్లీష్ ఒక పెద్ద అడ్డంకి గా తయారయ్యింది.ఐనా తన సహ విధ్యార్థుల సహాయం తో ఆ సమస్యనీ అధిగమించాడు. రాత్రింబవళ్ళు ప్రాక్టీస్ చేసి ఇంగ్లీష్ మీదా పట్టు సాధించాడు. మొత్తానికి ఫ్లైయింగ్ కలర్స్ అకాడెమీ నుంచి తన కమర్షియల్ పైలట్ లైసెన్స్ ని పొందాడు.కానీ సర్టిఫికెట్‌తో బయటికి వచ్చిఉన శ్రీకాంత్ కి ఆర్థిక మాంధ్యం దెబ్బతో ఉద్యోగం దొరకటం కష్టమయింది. ఒక కంపెనీలో ఎగ్జిగ్యూటివ్ గా చేరాడు కొన్నాళ్ళు అదే కంపెనీలో పని చేస్తూ తన కుటుంబానికి ఆసరాగా నిలిచాడు. ఎట్టకేలకు ఇండిగో ఎయిర్లైన్స్ నుంచి పైలట్ ప్యాక్ లో ఫస్ట్ ఆఫీసర్ గా సెలక్ట్ అయినట్టు కాల్ వచ్చింది. ఇప్పుడు శ్రీకాంత్ ఒక పైలట్.ఇప్పుడూ అతను నడిపే వాహనానికి మూడే చక్రాలు ఐతే అది ఆటో కాదు. తన కృషి,పట్టుదలా.. సాధించాలన్న ఆశయం కలిసి అతన్ని గాల్లో ఎగిరేలా చేసాయ్.. నాగ పూర్ రోడ్లనుంచి ప్రపంచ దేశాల వరకూ అతన్ని ఎదిగేలా చేసాయ్.. కృషి , సాధించాలి అనే పట్టుదల బలంగా ఉన్నప్పుడు మాత్రమే ఇలా సాధ్యపడుతుంది ... !!

# మెడికల్ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ కోటా అమలు చేయడం లేదు

**-కామారెడ్డి ఎమ్మెల్యే కోర్టు ధిక్కరణ పిటిషన్**
**-అధికారులకు హైకోర్టు నోటీసులు**



**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడికల్ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెను కబడిన తరగతుల) రిజర్వేషన్‌లు అమలు చేయడం లేదంటూ బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే కె వెంకట రమణారెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేశారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదని అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. అమలు చేయకపోవడంపై కోర్టు ధిక్కరణ కింద ఎందుకు పరిగణించరాదో చెప్పాలని నోటీసులు జారీ చేసింది. కోర్టుకు హామీ ఇచ్చి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయకపోవడం కోర్టుధిక్కారమే అవుతుందనీ, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడాన్ని కోర్టు ధిక్కరణ కింద ఎందుకు పరిగణించరాదో తెలియజేస్తూ పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, కాళోజీ నారాయణరావు వైద్యవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్ సంధ్యలకు నోటీసులు జారీ చేసింది. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నిబంధనల ప్రకారం ఈడబ్ల్యూఎస్‌కు రిజర్వేషన్‌లు కల్పిస్తామంటూ ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన హామీ అమలు చేయలేదని పిటిషనర్ న్యాయవాది వాదించారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలంటూ ఆగస్టు 28న పిటిషనర్ వినతిపత్రం సమర్పించినా చర్యలు తీసుకోలేదంటూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఆ పిటిషన్‌ను గతంలో విచారించిన హైకోర్టు గతనెల 20న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడికల్ కోర్సుల్లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పిస్తామన్న అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయలేదన్నారు. ఏజీ హామీని హైకోర్టు నమోదు చేసిన ఆ పిటిషన్‌పై విచారణను మూసివేసిందన్నారు. మెడికల్ అడ్మిషన్లలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయలేదన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఈమెయిల్ ద్వారా పిటిషనర్ నోటీసులు పంపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించిన అధికారులను కోర్టు ధిక్కరణ కింద శిక్షించాలని కోరారు. వాదనలను విన్న హైకోర్టు, అధికారులకు కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

**ఇంజనీరింగ్ కాలేజీల సీట్లపైనా కోర్టు ధిక్కరణ పిటిషన్లు**

ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో సీఎస్ఈలో సీట్ల పెంపునకు అనుమతించాలంటూ గతంలో హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయలేదంటూ పలు ఇంజినీరింగ్ కాలేజీలు కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలను దాఖలు చేశాయి. వీటిని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె శ్రీనివాస్ రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. కోర్టు ఉత్తర్వులను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని అధికారులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీం కోర్టు సమర్థించిన తర్వాత కూడా ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని కోరింది. కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కరణగా ఎందుకు పరిగణించరాదో వివరించాలని ఆదేశించింది. ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్య కమిషనర్ ఎ శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, టీజీఈఏపిసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్‌లకు నోటీసులు జారీ చేసింది. సమగ్ర వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఏఐసీటీఈ, జెఎన్టీయూలు ఆమోదించిన ప్రకారం కంప్యూర్ సైన్స్ ఇంజినీరింగ్, ఇతర కోర్సుల్లో సీట్ల పెంపునకు అనుమతించాలనీ, వాటి భర్తీకి మాప్ అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలని సెప్టెంబరు తొమ్మిదిన హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై కేఎంఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎంఎల్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎంజీఆర్, సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, చంద్రమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ, విద్యాజ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ తదితర కాలేజీలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాయి. అధికారులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

**ఆ రూల్స్ అమలుచేస్తే మెడికల్ అడ్మిషన్లలో స్థానిక కోటాకు అర్హుడే**

నిబంధనల ప్రకారం తెలంగాణలో వరుసగా నాలుగేండ్లు నివాసం ఉండి, అర్హత పరీక్ష నీట్ రాసినట్లయితే మెడికల్ అడ్మిషన్లలో స్థానిక కోటా కింద పరిగణించాలని కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2019 నుంచి తెలంగాణలో ఉంటూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినప్పటికీ స్థానిక కోటా కింద పరిగణించకపోవడం అన్యాయమంటూ అనమ్తా ఫరూక్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ పిటిషనర్ పదో తరగతి వరకు దుబారులో చదువుకున్నారనీ, 2019లో తెలంగాణకు వచ్చి ఇక్కడే ఇంటర్మీడియట్ పూర్తి చేశారని చెప్పారు. నాలుగేండ్లు స్థానిక నివాసానికి సంబంధించి జులై 17న శేరిలింగంపల్లి ఎమ్మార్వో నివాస ధ్రువీకరణ పత్రాన్ని కూడా ఇచ్చారని వివరించారు. అయినప్పటికీ పిటిషనర్‌ను స్థానికేతర కోటా కింద చూపడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు, నిబంధనల ప్రకారం తెలంగాణలో వరుసగా నాలుగేండ్లు చదివి ఉండటంగానీ, నివాసంగానీ ఉండాలనీ, దీంతోపాటు నీట్ అర్హత పరీక్ష తెలంగాణలో ఉత్తీర్ణత సాధించి ఉండాలనే నిబంధనలను గుర్తు చేసింది. దీని ప్రకారం పిటిషనర్ వరుసగా నాలుగేండ్లు తెలంగాణలో నివాసం ఉండటంతోపాటు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, నీట్ తెలంగాణలో ఉత్తీర్ణత సాధించినందున మెడికల్ అడ్మిషన్లలో స్థానిక కోటా కింద పరిగణించాలని ఆదేశించింది.

**భూకేటాయింపు ప్రభుత్వ విధానం 2007 పిల్‌లో తీర్పు**

ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన భూముల కేటాయింపులను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌లో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. భూకేటాయిపులనేది ప్రభుత్వ విధానమని వెల్లడించింది. విధాన నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోబోవని తెలిపింది. ఇండస్ట్రియల్, ఐటీ కారిడార్స్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం భూమి కేటాయించిన తర్వాత కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయనీ, వేలమందికి ఉపాధి కల్పన జరిగిందని తెలిపింది. భూమి కేటాయింపుల తర్వాత పరిశ్రమలను ఏర్పాటు చేయని కంపెనీల కేటాయింపులను రద్దు చేయాలంది. 2007 నాటి పిల్‌పై విచారణను సోమవారం మూసి వేసింది. 2001 నుంచి 2006 మధ్య పలు పరిశ్రమలు, సంస్థలు, వ్యక్తులకు నాలుగున్నర వేల ఎకరాల భూమి కేటాయింపు చేయడాన్ని సవాల్ చేసిన పిల్‌పై చీఫ్ జస్టిస్ బెంచ్ తీర్పు చెప్పింది. ఇందూటెక్, బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెం లిమిటెడ్ సహా జెటీ హెూల్డింగ్స్, స్టార్జ్ ప్రాపర్టీస్, అనంత టెక్నాలజీస్‌లకు భూమి కేటాయింపుల తర్వాత ఏవిధమైన నిర్మాణాలు చేయనందున ఆ కేటాయింపులను రద్దు ప్రక్రియ నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశం చింది. ఇతర భూముల్లో ఏర్పాటైన కంపెనీల వల్ల ఎంతోమందికి ఉపాధి లభించిందనీ, వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. కాబట్టి భూకేటా యింపుల్లో జోక్యం చేసుకోబోమని తీర్పు చెప్పింది.

# డిప్యూటీ సీఎంల మధ్య సనాతన వార్..చిరును ట్యాగ్ చేస్తూ అనుచరుల పోస్టులు!

- వారాహి డిక్లరేషన్ సభలో సనాతన ధర్మంపై పవన్ కీలక వ్యాఖ్యలు
- ఆ వ్యాఖ్యలతో పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌కు హెచ్చరిక
- గతంలో సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- సోదరుడి ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును మధ్యలోకి లాగిన స్టాలిన్ అనుచరులు




**జై భీమ్ న్యూస్(తమిళనాడు)**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ మధ్య సనాతన ధర్మం వివాదం ముదురుతోంది.గురువారం నాడు తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌ను హెచ్చరించినట్లైంది. గతంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ,సనాతన ధర్మం వైరస్ లాంటిదని దాన్ని నాశనం చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే.దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరిగింది కూడా. ఆ వ్యాఖ్యలను తిరుపతిలో పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ... సనాతన ధర్మం ఒక వైరస్ దాన్ని నాశనం చేస్తానని ఒక యువనేత అంటున్నాడు. నీలాంటోళ్లు చాలామంది వచ్చారు.చరిత్రలో కలిసి పోయారని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. నాడు ఉదయనిధి స్టాలిన్‌ను పవన్ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా వేచిచూద్దాం ఏం జరుగుతుందో అని చెప్పి వెళ్లిపోయారు.ఈ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోలింగ్ చేస్తోంది. దీనిపై పవన్‌కు మద్దతుగా జనసేన,బీజేపీ వింగ్స్ కౌంటర్ ఇస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి మెగాస్టార్ చిరంజీవిని లాగుతున్నారు. మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఈ పోస్టులకు సీఎం స్టాలిన్‌తో చిరంజీవి దిగిన ఫొటోలను జోడిస్తున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడులోని మదురైలో కేసు నమోదైన విషయం తెలిసిందే.మతాలను రెచ్చగొట్టేలా పవన్ వ్యాఖ్యానించారంటూ మదురై న్యాయవాది ఒకరు తాజాగా కేసు పెట్టారు.

# డిజేలపై నిషేధం ఎత్తివేయాలని ర్యాలీ

**పాలకుర్తి , జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజె సౌండ్స్ పై పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డీజే లపై నిషేదాన్ని ఎత్తివేయాలని మంగళవారం డీజే నిర్వాహకులు నిరసన తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా నుండి గుడివాడ చౌరస్తా మీదుగా శాంతియుత ర్యాలీ చేపట్టిన పాలకుర్తి డీజే సౌండ్స్ నిర్వాహకులు అనంతరం వారు మాట్లాడుతూ" ప్రభుత్వం పునరాలోచన చేసి డీజే లపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు దారి చూపాలని వారు కోరారు.



## ఎమ్మార్పీఎస్ ఉద్యమం దేశ రాజకీయాల్లో చారిత్రాత్మకం



- ఎమ్మార్పీఎస్ ఉద్యమం భావితరాలకు బాసటగా నిలువనుంది.
- అణగారిన జాతీయుడు అందుకోలేని లక్ష్యాన్ని చేదించాడు.
- దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంపై పరిశోధన జరగాలి.
- పొలిటికల్ సైన్స్ హెచ్ఓడి డాక్టర్ సంకినేని వెంకట్

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రసంగించడానికి రాజస్థాన్లో జరిగే సెమినారుకు ఆహ్వానం అందినట్లు కాకతీయ విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ సంగినేని వెంకట్ వెల్లడించారు. ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ రాష్ట్రం బికనేర్ లోని మహారాజ్ గంగాసింగ్ యూనివర్సిటీలో జరిగే విక్షిత్ భారత్ 2047 అనే సెమినార్లో డెమోక్రటీజేషన్ ప్రాసెస్ అండ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మూమెంట్ అనే అంశం మీద పేపర్ ప్రజెంటేషన్ చేయడం జరుగుతుంది దీనిలో 1994 జూలై 07న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి 2024 ఆగష్టు 01 సుప్రీం కోర్ట్ జడ్జిమెంటు వరకు మంద కృష్ణ మాదిగ గారు ఈ ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఏ విధంగా ముందుకు నడిపాడు దాని విజయానికి ఎలా కారకుడయ్యాడు మరియు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వర్గీకరణకు అనుకూలంగా రావడంలో ప్రజాస్వామీకరణ ఏర్పడింది అనేది ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు మేధావుల దృష్టికి చేరడం జరిగింది ఈ ఉద్యమం భారత దేశంలో భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచిగా ఎట్ల నిలుస్తుందో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు వారి వారి జనాభాను బట్టి వారికి రావలసిన ఫలాలు ఉండాలని ఈ సెమినార్ లో చర్చించడం జరుగుతుంది. అదే కాకుండా బహుజన హితాయ బహుజన సుఖాయ మన సిద్ధాంతానికి మూలకర్త అయిన గౌతమ బుద్ధిని నుండి మొదలుకొని జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల స్వప్నాలైన సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని బలంగా ముందుకు తీసుకుపోవడం సమాజంలో అట్టడుగున ఉన్న అభాగ్యులకు చిట్ట చివరి వ్యక్తులకు ప్రభుత్వ ఫలాలు అందడం కోసం ఈ ఉద్యమం ఏ విధంగా ఉపయోగపడింది సమగ్రంగా తన పేపర్ ప్రజెంటేషన్ లో చెప్పడం జరుగుతుంది.

## దసరా రోజు రావణుడిని దేవుడిగా పూజిస్తారు



**జై భీమ్ న్యూస్, మహారాష్ట్ర**

మహారాష్ట్రలోని ఈ గ్రామంలో దసరా రోజు రావణుడిని దేవుడిగా పూజిస్తారు. దసరా రోజు భారత్‌లో రావణాసురుడి బొమ్మల్ని దగ్ధం చేస్తుంటారు. కానీ మహారాష్ట్రలోని అకోలా జిల్లా సంగోలా గ్రామంలో మాత్రం దసరా నాడు దశకంఠుడి నిలువెత్తు రూపాల్ని చేసి, ప్రజలు అందరూ మంగళ హారతులతో ఒక దగ్గర చేరి దశముఖుడిని పూజిస్తారు. ఈ ఆనవాయితీ 300 ఏళ్లుగా కొనసాగుతోంది. అంతేకాదు, ఆ ఊరి మధ్యలో నల్లరాయితో చేసిన పెద్ద రావణుడి విగ్రహం కూడా ఉంది.

## జై భీమ్ కథనానికి స్పందన..







**- తెరుచుకున్న మరుగుదొడ్లు**

**వేములవాడ, జై భీమ్ న్యూస్**

వేములవాడ పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ లో గల మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండడంతో నిరుపయోగంగా మారాయని నిన్న జై భీమ్ దినపత్రికలో వేసిన వార్తా కథనానికి సంబంధిత నిర్వహకులు స్పందించి ఈరోజు సోమవారం మరుగుదొడ్లకు వేసిన తాళాలను తీసి వినియోగం లోకి తెచ్చారు. అంతేకాకుండా మరుగుదొడ్ల లోపల విద్యుత్ సౌకర్యం ఉండేలా ఏర్పాట్లు చేస్తూ ఉండటంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జై భీమ్ దినపత్రిక యాజమాన్యానికి మహిళా భక్తులు స్థానిక ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటా ఫుల్.. రేషన్ నిల్

- 2011 జనాభా లెక్కలతోనే కోటా నిర్ణయం
- ఫలితంగా పీడీఎస్‌కు దూరమైన 13 కోట్ల మంది పేదలు
- మరోవైపు ఆహార నిల్వలు పుష్కలంగా ఉన్నాయంటూ ప్రధాని గొప్పలు
- న్యాయస్థానం ఆగ్రహించినా చలనం లేని ప్రభుత్వం



**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నారు. కానీ నేటికీ 13 కోట్ల మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ అందుబాటులో లేదు. ఆ కుటుంబాలన్నీ అర్థాకలితో అలమటించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరిగిపోతున్నా రేషన్ కోటా మాత్రం పెరగడం లేదు. జనగణన జరిగే వరకూ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేమని ప్రభుత్వం తెగేసి చెబుతోంది. అత్యున్నత న్యాయస్థానం అక్షింతలు వేసినా, ఆగ్రహించినా, డెడ్‌లైన్లు విధించినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. పైగా రేషన్ కార్డులు ఉన్న వారందరూ ఈ–కేవైసీ సమర్పించాల్సిందేనని తాఖీదులు పంపుతోంది. లేకుంటే కార్డులు రద్దవుతాయని భయపెడుతోంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జనవరి 12వ తేదీన భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) దేశంలోని తన 26 ప్రాంతీయ కార్యాలయాలకు ఓ సమాచారం పంపింది. బియ్యం బస్తాల సరఫరా కోసం టెండర్లు పిలవాలని, ఆ బస్తాలపై ప్రధాని నరేంద్ర మోడీ లోగో ముద్రించి ఉండాలని సూచించింది. మోడీ లోగోతో ఉన్న బస్తాలలోనే ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద పేదలకు ఆహార ధాన్యాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. కొన్ని నెలల తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగిస్తూ 2020 నుంచి పేదలకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత రేషన్ గురించి గొప్పగా చెప్పుకొచ్చారు. అన్నార్తుల బాధలు తనకు తెలుసునని, వారి పట్ల సానుభూతి ఉన్నదని మొసలి కన్నీరు కార్చారు. దేశంలోని ఎనిమిది కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులు లేవని గత సంవత్సరం ఆగస్టులో కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. అంటే దీనర్థం ఆ ఎనిమిది కోట్ల మందికి పీఎంజీకేఏవై కింద ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. అయితే ఈ సంఖ్య 13 కోట్ల వరకూ ఉంటుందని స్వతంత్ర పరిశోధకుల అంచనా. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం మందికి, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీపై ఆహార ధాన్యాలు అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2013వ సంవత్సరపు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మంది.. అంటే 67 శాతం మందికి ప్రయోజనం చేకూరాల్సి ఉంది. దీని ఆధారంగానే రేషన్ కోటాను నిర్ణయించి, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు కేటాయిస్తారు.

**పీయంజీకేవై అంటే..**

2020లో విరుచుకుపడిన కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం పీయంజీకేఏవై పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ది పొందుతున్న వారికి ఇందులో భాగంగా అదనంగా ఐదు కిలోల ఆహార ధాన్యాలను అందజేశారు. అయితే గత సంవత్సరం జనవరి నుంచి ప్రభుత్వం ఉచిత పంపిణీని నిలిపివేసింది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఒక్కో వ్యక్తికి అందజేస్తున్న ఐదు కిలోలనే (గతంలో సబ్సిడీ రేటుపై ఇచ్చారు) ఇప్పుడు ఉచితంగా ఇస్తున్నారు. సవరించిన ఈ పథకాన్ని ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి మరో ఐదు సంవత్సరాలు పొడిగించారు.

**2011 జనాభా లెక్కలు చూపి**

రేషన్ కోటా పూర్తి కావడంతో చాలా మంది ఇప్పటికీ కార్డులు పొందలేకపోయారు. దీంతో రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు ఆకలితో విలవిలలాడుతున్నారు. 2011లో సేకరించిన జనాభా లెక్కల ఆధారంగానే ప్రస్తుత పీడీఎస్ కోటా (జనాభాలో మూడింట రెండు వంతుల మందికి) నిర్ణయించబడుతోంది. ఫలితంగా అనేక కుటుంబాలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసినప్పటికీ వాటిని పొందలేకపోతున్నాయి. ప్రభుత్వమేమో కోటా పూర్తయిందని చెబుతోంది. 2020 నాటికే దేశంలోని 10 కోట్ల మందిని పీడీఎస్ నుంచి మినహాయించారని ఆర్థికవేత్తలు తెలిపారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద రాష్ట్రాల వారీ గణాంకాల కోసం కేంద్రం 2011 నాటి జనాభా లెక్కలపై ఆధారపడడమే దీనికి కారణం.

**న్యాయస్థానం అక్షింతలు వేసినా**

జనగణనను నిరవధికంగా వాయిదా వేశామని 2022లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. జనాభాను అంచనా వేసి, దానికి అనుగుణంగా రేషన్ కోటా పెంచాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దేశంలో రేషన్ కార్డులు లేని ఎనిమిది కోట్ల మంది ప్రజలకు వాటిని పంపిణీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాశీన వైఖరిని దారుణమైనదిగా సుప్రీంకోర్టు జులైలో అభివర్ణించింది.

**తాజా విచారణలో ఆగ్రహం**

ఈ నెల 4న సుప్రీంకోర్టులో ఈ వ్యవహారం విచారణకు వచ్చింది. రేషన్ కార్డుల జారీకి చివరి అవకాశంగా నవంబర్ 19వ తేదీ వరకూ సమయం ఇస్తున్నామని స్పష్టం చేస్తూ వలస కార్మికులు, నైపుణ్యం కొరవడిన కార్మికులు అందరికీ రేషన్ అందించాలని ఆదేశాలు జారీ చేసింది. తమలో సహనం నశిస్తోందని వ్యాఖ్యానించింది. తన ఆదేశాలను పాటించకుంటే రాష్ట్రాల కార్యదర్శులు (ఆహారం, పౌర సరఫరాలు) వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని హెచ్చరించింది. విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు ఓ ఛార్ట్‌ను సమర్పించారు. కర్నాటకలో 1.45 లక్షల మంది అర్హులు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తుంటే ఇప్పటి వరకూ కేవలం 13,945 మాత్రమే జారీ అయ్యాయని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోందని కర్నాటక తెలుపగా 'ఈ ప్రక్రియ మరో సంవత్సరం పడుతుందా? అప్పటి వరకూ ప్రజలు ఆకలితో బాధ పడాల్సిందేనా? కఠిన చర్యలు తీసుకుంటాం. ధిక్కార నోటీసు జారీ చేస్తున్నాం. ఆకలి ఎంతోకాలం వేచి చూడలేదు' అని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

**ఈ-కేవైపీ బూచిని చూపి**

రేషన్ కార్డులు పొందాలంటే అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం కార్డులున్న 81 కోట్ల మంది ఈ–కేవైసీ ద్వారా బయోమెట్రిక్ వెరిఫికేషన్ చేయించుకోవాలని ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. 99.8 శాతం రేషన్ కార్డులు ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానమయ్యాయి. అలాంటప్పుడు ఈ–కేవైసీ అవసరం ఏముంటుంది? ఈ–కేవైసీని పూర్తి చేయకపోతే రేషన్ కార్డులు రద్దవుతాయని చౌకధరల దుకాణాల నుంచి లబ్దిదారులకు సందేశాలు వస్తున్నాయి. ఈ–కేవైసీ కోసం వెళ్లే వారికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వలస కార్మికుల ఇబ్బందులు చెప్పనలవి కావు.

**వాస్తవ చిత్రం ఇదే**

ఆగస్టులో జరిగిన వ్యవసాయ ఆర్థికవేత్తల జాతీయ సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని ప్రకటించారు. కానీ వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. ప్రపంచ ఆకలి సూచికలో మన స్థానం నానాటికీ దిగజారుతోంది. 2016లో 97వ స్థానంలో ఉన్న భారత్, 2023లో 111వ స్థానానికి (మొత్తం దేశాలు 125) పడిపోయింది. 74.1 శాతం మంది భారతీయులకు ఆరోగ్యకరమైన ఆహారం లభించడం లేదని 2021లో నిర్వహించిన ఓ సర్వే తేల్చింది. మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులలో మూడో వంతు మందికి వయసు, ఎత్తుకు తగిన బరువు లేదు. పిల్లలు, మహిళలు, పురుషులు రక్తహీనతతో బాధపడుతున్నారు. అలాంటప్పుడు దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఎలా చెప్పగలం?.

# మహిళతో సహ ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్



**వరంగల్(జై భీమ్ న్యూస్)**

దారుణంగా గాయపర్చి దోపిడిలకు పాల్పడుతున్న ఒక మహిళతో సహ ముగ్గురు నిందితులను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వీరి నుండి పోలీసులు తొమ్మిది వందల నగదు , ఒక సెల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనమం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జన్ను రాజ్ కుమార్, వయస్సు:23 సంవత్సారాలు, లష్కర్ సింగారం, 2) కట్కూరి యాకుబ్ వయస్సు: 30 సంవత్సారాలు, పోచమ్మ మైదాన్, వరంగల్ ,3)కట్కూరి రేణుక, వయస్సు:22, పోచమ్మ మైదాన్, వరంగల్ కు చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ఈ అరెస్ట్ సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ దేవన్నపేట ప్రాంతానికి చెందిన బాధితుడు గడిచిన సెప్టెంబర్ ముప్పై వ తారీకున మధ్యాహ్న సమయంలో దేవన్నపేట కు వెళ్లేందుకు కిరాయి ఆటో కోసం గోపాల్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆగివుండగా నిందితులు ముగ్గురు ఒక్కసారిగా వెనుక నుండి వచ్చి బాధితుడుని తీవ్రంగా కొట్టి గుర్తు తెలియని ఆటోలో పోచమ్మ కుంట శ్మశాన వాటిక వద్దకు తీసుకపోయి అక్కడ బాధితుడుని నిందితులు మరో మారు తీవ్రంగా కొట్టి అతని వద్ద వున్న పదివేల రూపాయలు , ఒక సెల్ ఫోన్ ను దోచుకోవడంతోపాటు బాధితుడి గూగుల్ పే నుండి మరో వెయ్యి రూపాయల నిందితులు తమ ఖాతాలోకి డబ్బులను బదిలీ చేయించుకున్నారు. అనంతరం నిందితులు ముగ్గురు అక్కడి నుండి తప్పించుకునిపోయారు . బాధితుడు హనుమకొండ కొండ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు నిందితులను గుర్తించిన పోలీసులు ఈ రోజు ఉదయం హనుమకొండ బస్ స్టాండ్ లో అరెస్టు చేశారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్స్ స్పెక్టర్ సతీష్ , ఎస్. ఐ సతీష్ , హెడ్ కానిస్టేబుల్ రాహూఫ్ , కానిస్టేబుల్ గౌస్ పాషా ను ఏసీపీ అభినందించారు

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చిన పోలీస్ కమిషనర్



**వరంగల్(జై భీమ్ న్యూస్)**

ట్రైసిటి పరిధిలోని ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ పోలీసులు అధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం ఎర్పాటు చేసిన అవగాహన సదస్సులో లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు లైసెన్స్ ఇప్పించాల్సిందిగా ఆటో డ్రైవర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా దృష్టికి తీసుకరావడంతో డ్రైవింగ్ లైసెన్సు లేకుండా సూదీర్ఘ కాలంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్లకు లైసెన్సులు అందించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వడం జరిగింది. మాట తప్పను...మడిమ తిప్పను అన్నరీతిలో వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని 35మంది ఆటో డ్రైవర్లకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం లర్నింగ్ లైసెన్స్‌లను అందజేసారు. ఈ లైసెన్స్‌ల పంపిణీకి సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లను సమన్వయం చేసుకుంటూ, లైసెన్స్‌కు కావల్సిన దస్త్రాలను సమకూర్చి ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేయడంలో కృషి చేసిన ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్ నాగబాబు, ఎస్.ఐ ఉమాకాంత్‌తో పాటు సిబ్బందిని పోలీస్ కమిషనర్ ముందుగా అభినందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాతుడూ కేవలం ఛలాన్లతో వాహనదారులను ఇబ్బంది పెట్టడం ట్రాఫిక్ పోలీసులు అభిమతం కాదని, వాహనదారులతో పాటు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు, ఆటో డ్రైవర్లను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవడం ట్రాఫిక్ పోలీసులు ప్రధాన లక్ష్యమని, రానున్న రోజుల్లో వరంగల్, హనుమకొండ పరిధిలోని లైసెన్స్ లేని ఆటో డ్రైవర్లకు సైతం లైసెన్స్‌లు అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఆటో డ్రైవర్లకు తెలిపారు.

## ముఖేష్ అంబానీ కుటుంబం యాంటిలియాలోని 27వ అంతస్తులో ఎందుకు నివసిస్తుంది?



**ముంబై(జై భీమ్ న్యూస్)**

రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ చైర్మన్ ముఖేష్ అంబానీకి ముంబైలోని యాంటిలియా అనే లగ్జరీ హోమ్ ఉంది. ఇంటి విలువ దాదాపు రూ.15,000 కోట్లు. ఈ ప్రదేశంలో ముఖేష్ అంబానీ, అతని కుటుంబం మొత్తం నివసిస్తున్నారు. మొత్తం 27 అంతస్తులు ఉన్న ఈ భవనంలో ముఖేష్ అంబానీ 27వ అంతస్తులో నివసిస్తున్నారు. ముఖేష్ అంబానీ, నీతా అంబానీ, వారి ఇద్దరు పిల్లలు ఆకాష్, అనంత్ ఇద్దరూ కోడలు శ్లోకా మెహతా, రాధిక మర్చంట్ అందరూ బస చేసేందుకు ఈ అంతస్తును ఎంచుకున్నారు.

**సహజ గాలి, ఇతర సౌకర్యాలు**

కొన్నేళ్ల క్రితం అంబానీ కుటుంబం 25వ అంతస్తులో నివసించేది. ఇప్పుడు అది 27వ అంతస్తుకు మారింది. ఎందుకంటే 27వ అంతస్తులో అందరికీ వేర్వేరు ఫ్లాట్ లాంటి ఇళ్లు ఉన్నాయి. 27వ అంతస్తులో గదులు పెద్దవి. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ప్రదేశంలో సహజమైన గాలి ఉంటుంది. వెంటిలేషన్ కూడా ఎక్కువగానే ఉంటుందట. అలాగే భద్రత పరంగా 27వ అంతస్తు అత్యంత సురక్షితమైనది. అందుకే ఈ అంతస్తును ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

**కొన్ని అంతస్తులు కార్ పార్కింగ్ కోసం రిజర్వ్**

ప్రోటోకాల్ తర్వాత ఒకరు అంబానీ కుటుంబానికి చెందిన యాంటిలియాలో చేరారు. కానీ 27వ అంతస్తుకు వెళ్లే అవకాశం చాలా తక్కువ మందికి మాత్రమే లభిస్తుంది. అంబానీకి సన్నిహితంగా ఉండే వారికి మాత్రమే అనుమతి ఉంటుందని సమాచారం. మొత్తం నాలుగు లక్షల అడుగుల మేర విస్తరించి ఉన్న యాంటిలియాలో అన్ని రకాల లగ్జరీ సౌకర్యాలు ఉన్నాయి. కొన్ని అంతస్తులు కార్ పార్కింగ్ కోసం మాత్రమే. ఈ ఇంట్లో తొమ్మిది హై-స్పీడ్ ఎలివేటర్లు ఏర్పాటు చేశారు. యాంటిలియాలో స్విమ్మింగ్ పూల్, స్పా, యోగా స్టూడియోతో సహా అనేక ఇతర సౌకర్యాలు ఉన్నాయి. ఇందులో 50 సీట్ల థియేటర్, టెర్రస్ గార్డెన్స్ ఉన్నాయి. రిక్టర్ స్కేల్‌పై 8.0 తీవ్రతతో భూకంపం వచ్చినా తట్టుకునేలా ఈ యాంటిలియాను నిర్మించారు. ఈ భవనం

**600 మంది ఉద్యోగులు**

యాంటిలియాలో మొత్తం 600 మంది ఉద్యోగులు ఉన్నారు. అందులో సిబ్బంది వసతి కూడా ఏర్పాటు చేశారు. హెలికాప్టర్లను ల్యాండ్ చేయడానికి అట్టెలియాలో 3 హెలిప్యాడ్‌లు నిర్మించారు. యాంటిలియా నిర్మాణం 2008లో ప్రారంభమైంది. ఈ ఇల్లు కేవలం రెండేళ్లలో అంటే 2010లో పూర్తయింది. ముఖేష్ అంబానీ తన ఇంటికి అట్లాంటిక్ మహాసముద్రంలోని ఒక ద్వీపం పేరు మీద ఆంటిలియా అని పేరు పెట్టారు.

# రాచకొండ మహిళా పోలీసుల బతుకమ్మ వేడుకలు

- మహిళా పోలీసులు మా సోదరీమణులు.వారి పండుగలను జరుపుకోవడానికి మా తోడ్పాటు ఉంటుంది: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- రాచకొండ కమిషనరేట్ ఆంబర్ పేట హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- మహిళా పోలీసులకు దసరా కానుకగా ఆంబర్ పేట హెడ్ క్వార్టర్స్‌లో ప్రత్యేక విశ్రాంతి గదుల ఏర్పాటు



**రాచకొండ, జై భీమ్ న్యూస్**

అంబర్పేట్‌లోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో రాచకొండ మహిళా పోలీసుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను ప్రతి మహిళ ఎంతో ఘనంగా, ఇష్టంగా నిర్వహిస్తారని తెలుగు రాష్ట్రాల్లో దసరా మరియు బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని పేర్కొన్నారు. మహిళా పోలీసులు తమ సంప్రదాయాలను పండుగలను ప్రతి ఏటా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేలా తమవంతు సహకారం అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడం మాత్రమే కాక వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని తెలిపారు. వారి కోసం చక్కటి వసతులతో ప్రత్యేకంగా విశ్రాంతి గదులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అందుకోసం దసరా కానుకగా రాచకొండ సంక్షేమనిధి నుండి పదిహేడు లక్షల పదిహేడు వేల ఐదువందల రూపాయలను మంజూరు చేశారు. అంతేకాక భువనగిరి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ సిబ్బందికి క్యాంటీన్ ఏర్పాటు కోసం 75 వేల రూపాయలను మంజూరు చేశారు. నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణ పనిలో అవిశ్రాంతంగా కృషి చేసే మహిళా పోలీసులకు తాము ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి అంబర్పేటలో ఏర్పాట్లు చేశామని కమిషనర్ తెలిపారు. రాచకొండ పరిధిలో ప్రతి సంవత్సరం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు,పండుగ నిర్వహణకు ఎటువంటి అవాంతరాలు కలగకుండా అవసరమైన అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించడానికి మరియు నేర నియంత్రణలో అమ్మవారు రాచకొండ పోలీసులకు శక్తి ఇవ్వాలని కోరుకొంటున్నానని కమిషనర్ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ వేడుకలలో డిసిపి పద్మజ ఐపిఎస్,డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డిసిపి సునీత రెడ్డి,అడ్మిన్ డిసిపి ఇందిర,డిసిపి మురళీధర్, డిసిపి రమణా రెడ్డి, అడిషనల్ డిసిపిలు శ్యామ్ సుందర్, వెంకట్ రెడ్డి పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి,కృష్ణారెడ్డి ఇతర అధికారులు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఖ్యాతికి 'కీరి' రూపం బతుకమ్మ



- కేయూలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.
- కేయూ పరిపాలన భవనంలో పండుగ వాతావరణం.
- మహిళల ఆటపాటలు మానసిక ధైర్యాన్నిస్తాయి.
- కేయూ పరిపాలనలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకతుంది.
- మహిళల నైతిక విలువల బతుకమ్మ పండుగతో అభివృద్ధి చెందుతున్నాయి.
- సమాన హక్కులు సమాన విలువలు బతుకమ్మ పండుగతోనే సాధ్యం.
- కేయూలో జరిగిన బతుకమ్మ పండుగలో పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

'తెలంగాణా ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతిక బతుకమ్మ" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర మహిళా ఉద్యోగుల సారధ్యంలో, మంగళవారం ఉదయం పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన "బతుకమ్మ సంబరాలు"లో పాల్గొని పూజ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మహిళా ఉద్యోగినిలను ఉద్దేశించి ప్రసంగించారు, తెలంగాణా మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో, నియమ నిష్టలతో నిర్వహించే ఏకైక పండుగ బతుకమ్మ, మనలో ఉత్సాహం నింపటంతో పాటు, మనో ధైర్యం, విజయ కాంక్ష చేకుర్చాలి అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలక మండలి సభ్యురాళ్ళు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళలందరూ ఉత్సహంగా పాల్గొని, సంతోషాన్ని పంచుకునే పండుగ అన్నారు మహిళలకు సమాన హక్కులు సమాన విలువలు పెంపొందించబడే అభివృద్ధిలో బతుకమ్మ వేడుకలు దోహదపడగలవన్నారు. డాక్టర్ బి. సుకుమారి మాట్లాడుతూ విద్యార్థిని లు, ఉద్యోగిని లందరి తో కలిసి సమిష్టిగా జరుపుకోవాలి అన్నారు, కే. అనితా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా పల్లె, పట్టణం, ధనిక, బీద అనే తేడా లేకుండా జరుపుకునే పండుగ అన్నారు, మన ఆత్మ గౌరవం పెంపొందించే పండుగ అన్నారు, డాక్టర్ ఎస్. సుజాత తో పాటు ఆర్. శ్రీలత దేవి, బి. సృజన, బి. కృష్ణ వేణి, పి.నర్మద, కే. శ్రీలత, రమ, పద్మ, రజిత, విజయలక్ష్మి లు ఆటపాటల తో, లయబద్ధంగా, కోలటాలతో, సాంప్రదాయ బతకమ్మ పాటలకు లయబద్ధంగా నృత్యాలు వేస్తూ పాలకమండలి సభ్యురాళ్ళు డాక్టర్ బి.రమ, డాక్టర్. బి. సుకుమారి, కే.అనితారెడ్డితో కలిసి సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో దూర విద్య సంచాలకులు ఆచార్య వి. రామచంద్రం, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య భిక్షాలు, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్ లు లింగంపల్లి రాము, ప్రణయ కుమార్ తదితరులు పాల్గొన్నారు, ప్రసాదవితరణ గావించారు.

# కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అత్యంత ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన మహిళా ఉద్యోగినులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల వేడుకల్లో పాల్గొని అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు వారి పిల్లలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పండుగ వేడుకలు మహిళల ఆటపాటల మధ్య అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. మహిళలు బతకమ్మ పాటలకు చేసిన నృత్యాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని, పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ ప్రపంచంలో ఒక్క బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. అలాంటి గొప్ప పండుగ వేడుకల్లో మహిళా ఉద్యోగినులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ ఉద్యోగస్తులందరికీ వారి కుటుంబ సభ్యులకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో మహిళల్ని శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి మనదని పేర్కొన్నారు. పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం హన్మకొండ జిల్లా కలెక్టరేట్లో అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులతో కలిసి పాల్గొనడం తనకు ఎంతగానో ఆనందాన్నిస్తుందని పేర్కొంటూ జిల్లాలోని ప్రజలు, ఉద్యోగులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దేవీ నవరాత్రుల సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. జిల్లాలోని ప్రజలందరికీ దసర, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలోని హనుమకొండ జిల్లాలోని కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుతామని మహిళా ఉద్యోగునులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని పేర్కొంటూ మహిళా ఉద్యోగులందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్రావు మాట్లాడుతూ ఉద్యోగ సోదరీమణులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటూ జిల్లాలోని ఉద్యోగులందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలకు అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఅర్ఓ గణేష్, కలెక్టరేట్ ఎఓ సత్యనారాయణ, ట్రేసా అధ్యక్షులు అధ్యక్షులు భాస్కర్, జిల్లా అధికారులు డిఎం అండ్ హెచ్ఓ లలితా దేవి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాస్య నాయక్, జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏఒ సత్యనారాయణ. ఉద్యోగ సంఘాల నేతలు బైరి సోమయ్య, డాక్టర్ ప్రవీణ్, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, శ్యాంసుందర్, కత్తి రమేష్, సారంగపాణి, మోయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు, రాజ్యలక్ష్మి, శ్రీలత, పావని , సింధూరాని, రజీత, సరస్వతి, యమునా, రాజమణి, రజిత,శ్రీవాణి, కల్యాణి, గ్రేస్, శిరీష, కల్పన, మంజుల, స్వాతి, మాధవి, పద్మజ, సంధ్యారాణి, ఫాతిమా, సలీం, చీకటి శ్రీనివాస్, రాజమౌళి, కుమారస్వామి, సురేష్, రాజేష్ ఖన్నా, గోపికృష్ణ, రాంప్రసాద్, రామాంజనేయులు, గౌతమ్, భగవాన్ రెడ్డి, ప్రవీణ్, రాజేశ్వర్ రెడ్డి ,రాజీవ్ , అనుప్ ,పృధ్వి, ప్రణయ్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఆగని నరమేధం !



**జై భీమ్ న్యూస్( ఇజ్రాయిల్)**

గాజాలో ఆటవిక దాడులకు ఏడాది గాజా, బీరుట్ గాజాలో ఇజ్రాయిల్ సాగించిన నరమేథానికి సోమవారంతో ఏడాది పూర్తయింది. అయినా రక్త పిపాసి నెతన్యాహు దాహం తీరలేదు. . గాజా నుండి లెబనాన్‌కు, ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరిస్తున్నాడు. గాజా, బీరుట్ సహా పలు ప్రాంతాల్లో పెను విధ్వంసం సృష్టించాడు. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయిల్‌లోని సంగీతోత్సవ కార్యక్రమంపై హమాస్ దాడి జరిపిందన్న సాకుతో ఇజ్రాయిల్, గాజాపై పెద్దయెత్తున దురాక్రమణపూరిత దాడికి దిగింది. వైమానిక, భూతల దాడులతో పాఠశాలలను, ఆస్పత్రులను, ఐరాస సహాయ శిబిరాలను సైతం బాంబులతో ధ్వంసం చేసింది. విచక్షణారహితంగా జరిగిన ఈ దాడుల్లో ఇప్పటికి 41,870మంది మరణించారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గాజాలోని 21లక్షల మందిలో 90శాతం మంది నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. లెబనాన్‌లో ఇజ్రాయిల్ భూతల దాడుల్లో దాదాపు రెండు వేలమంది లెబనాన్ జాతీయులు మరణించారు. 19వేలమంది నిర్వాసితుయ్యారని అధికార గణాంకాలు తెలిపాయి. ఈ సందర్భంగా పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ కొవ్వొత్తుల ప్రదర్శనలు, సంస్మరణ సభలు, ప్రదర్శనలు ఇలా పలు కార్యక్రమాలు జరిగాయి. టెల్ అవీవ్ నుండి లండన్, పారిస్, బెర్లిన్ ఇలా ప్రపంచవ్యాప్తంగా పలు నగరాల్లో ప్రజలు పాలస్తీనియన్లకు తమ మద్దతు ప్రకటించారు. సెంట్రల్ టెల్‌అవీవ్‌పైకి రాకెట్లను ప్రయోగించినట్లు హమాస్ ప్రకటించింది.

**జాబాలియాలోకి చొచ్చుకుపోతున్న బలగాలు**

గాజాలోని అతిపెద్ద పట్టణ ప్రాంత శరణార్థ శిబిరమైన జాబాలియాలోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకువెళు తున్నాయి. వరుసగా దాడుల అనంతరం అక్కడి ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా ఆర్మీ ఆదేశాలు జారీ చేసింది. ఖాన్ యూనిస్ నగరం నుండి కూడా వెళ్లిపోవాల్సిందిగా ప్రజలను ఆదేశించింది. వైమానిక, భూతల దాడులు రెండూ కొనసాగుతున్నాయని ప్రజలు తెలిపారు. డజన్ల సంఖ్యలో మరణాలు సంభవించాయి. ఇదిలావుండగా లెబనాన్ దక్షిణ ప్రాంతంలో జరిగిన దాడిలో 10మంది అగ్నిమాపక సిబ్బంది మరణించారని లెబనాన్ ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఇంకా పలువురు శిధిలాల కింద చిక్కుకుపోయారని పేర్కొన్నారు. బారాచిట్ పట్టణంలోని మున్సిపాలిటీ భవనంలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్న అగ్నిమాపక సిబ్బందిపై దాడి జరగడంతో వారు చనిపోయారని తెలిపారు.

**పశ్చిమాసియాలో దౌత్య వైఫల్యం సిగ్గుచేటు ! : పోప్ ఫ్రాన్సిస్ వ్యాఖ్యలు**

పశ్చిమాసియాలో యుద్ధాన్ని, ఘర్షణలను పరిష్కరించడంలో ప్రపంచ దేశాలు విఫలమవడం సిగ్గుచేటైన వ్యవహారమని పోప్ ఫ్రాన్సిస్ సోమవారం విమర్శించారు. గాజాలో ఇజ్రాయిల్ దాడులకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఏడాది క్రితం, విద్వేషాగ్ని రగిలింది. సిగ్గుపడే రీతిలో అంతర్జాతీయ సమాజం వైఫల్యం కారణంగా అది హింసను చిమ్ముతోంది. ఈ విషాదానికి స్వస్తి పలకడంలో ప్రపంచ అగ్ర దేశాలు విఫలమయ్యాయి." అని ఆయన కేథలిక్కులకు రాసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

**శాంతి గురించి.. బైడెన్, కమలా హారిస్ సన్నాయి నొక్కులు**

దాడులతో ఏడాదిగా రగులుతున్న పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణ తక్షణావసరమనిఅమెరికా అధ్యక్షుడు జో బైడెన్, అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ సన్నాయి నొక్కులు నొక్కారు. శాశ్వత శాంతి స్థాపనకు దౌత్య పరిష్కారమొక్కటే ఏకైక మార్గమన్నారు. ఏడాది పొడవునా సాగిన ఈ దాడుల్లో అనేకమంది సామాన్యులు ఇబ్బందులు పడ్డారని బైడెన్ ఒక ప్రకటనలో మొసలి కన్నీరు కార్చారు. మరో వైపు హమాస్, హిజ్బుల్లా, ఇరాన్‌లకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ భద్రతకు అమెరికా పూర్తిగా కట్టుబడి వుందని ప్రకటించారు. అక్టోబరు 7న పాలస్తీనియన్లకు చీకటి రోజుగా అభివర్ణించారు. గాజాలో కాల్పుల విరమణ సాధించే వరకు తాము విరమించబోమని చెప్పారు.

**ఇజ్రాయిల్ మూల్యం చెల్లించకతప్పదు : టర్కీ**

గత ఏడాది కాలంగా సాగించిన నరమేధానికి ఇజ్రాయిల్ మూల్యం చెల్లించకతప్పదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ హెచ్చరించారు. ఈరోజు కాకపోతే రేపైనా తాను చేసిన దారుణాలకు, అక్రమాలకు తగిన మూల్యాన్ని చెల్లిస్తుందని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేశాం

**యూఎస్ శ్వేతసౌధం బయట నిప్పంటించుకున్న ఓ జర్నలిస్ట్**

తొలుత ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చినవారు కూడా, ప్రస్తుతం పశ్చాత్తాపపడుతున్నారు. ఒక జర్నలిస్టు.. ప్రస్తుతం అమెరికాలో జరుగుతున్న నిరసనల్లో పాల్గొన్నాడు. గాజాలో కాల్పుల విరమణకు డిమాండ్ చేస్తూ వాషింగ్టన్ నుంచి లాస్ ఏంజెల్స్ వరకు సాగిన నిరసన మార్చ్‌లో వేలాది మందితో కలిసి నడిచాడు. ఆ సమయంలో సదరు జర్నలిస్టు తనకు తాను నిప్పంటించుకు న్నాడు. శ్వేత సౌధం బయట నిప్పంటించు కున్న తర్వాత ఆయన మాట్లాడుతూ.. " నేను జర్నలిస్టును. మేము నిర్లక్ష్యంగా వ్యవహరించాం. మేము తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేశాం" అని ఆవేదనతో చెప్పారు. నిరసనల్లో పాల్గొన్న వ్యక్తులు, స్థానికులు, పోలీసులు సదరు వ్యక్తికి అంటుకున్న మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# ఆంధ్రప్రదేశ్ రైతుల సమస్యలపై ఢిల్లీలో గళమెత్తిన సోమశేఖర్ రెడ్డి

**న్యూఢిల్లీ జై భీమ్ న్యూస్ :**

భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆధ్వర్యంలో విజయ్ ఘాట్ న్యూ ఢిల్లీలో జరిగిన సభలో దేశ మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రికి పుష్పాంజలి సమర్పించి రైతుల శ్రేయస్సు కొరకు తీసుకున్న కొన్ని నిర్ణయాలు వచ్చేనెల 10/11/2024 తారీకు ఢిల్లీలో నీ జంతర్ మంతర్ నందు భారతదేశ నలమూలన నుండి లక్ష మంది రైతులతో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు,ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుల తరుపున సమస్యలపై ఢిల్లీ లో భారతీయ కిసాన్ యూనియన్ (ఎ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దాళవాటం సోమశేఖర్ రెడ్డి ప్రసంగించారు.దేశ రైతుల శ్రేయస్సు కొరకు ముఖ్య డిమాండ్లు 1. సి2ం50 శాతం ఎంఎస్పి తో దేశంలో పండించే అన్ని పంటలను కొనుగోలుకు చేసేలా చట్టం కోసం పోరాటం చేయడం 2, దేశం మొత్తం రైతుల సంపూర్ణ రుణమాఫీ, సన్నకారు చిన్నకారు రైతులకు 0శాతం వడ్డీ రుణం ఇవ్వాలి.3, వ్యవసాయంలో ఉపయోగించే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మరియు వ్యవసాయ ఎంత్రాల పరికరాలపై సబ్సిడీ పెంచాలి 4.విత్తనాలు పురుగు మందులు ఎరువుల నకిలీల తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కఠిన చట్టాలను చేయాలి, కౌలు రైతులకు బ్యాంకు రుణాలతో పాటు అన్ని హక్కులు కల్పించాలి.5, దేశంలోని అన్ని ప్రైవేటు మరియు ప్రభుత్వ సంస్థలలో అందరికీ ఉచితంగా ట్రీట్మెంట్ మరియు కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందుబాటులో తీసుకొని రావాలి.6, వృద్ధాప్య పింఛన్లు దేశవ్యాప్తంగా నెలకు రూ.6000 చొప్పున అందరికీ అందజేయాలి. కేంద్ర ప్రభుత్వం డిమాండ్లు ఒప్పుకునే దాక పోరాటం చేస్తామని సంకల్పం తీసుకోవడం జరిగినది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ (ఎ) జాతీయ అధ్యక్షులు రిషి పాల్ అంబావాత్ జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత సమన్వయకర్త యం యం ముస్తాఖ్ వాజీద్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు, పలు రాష్ట్ర అధ్యక్షులు, పలు జిల్లాల అధ్యక్షులు, రైతు నాయకులు శ్రేయోభిలాషులు రైతు





కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. హిందూపురం వాసి జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కుల కోసం గళం ఎత్తి ఢిల్లీలో మాట్లాడినందుకు హిందూపురం ప్రజా సంఘాలు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ రైతు సంఘం నాయకులు రియల్ ఎస్టేట్ సంఘం నాయకులు సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

# పరకాల డిపో కండక్టర్ సాంబయ్య నిజాయితీ

**పరకాల, జై భీమ్ న్యూస్ :**

పరకాల డిపో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్న కోడపాక సాంబయ్య అనే బస్ కండక్టర్ తన నిజాయితీని నిరూపించుకున్నాడు. పరకాల పట్టణ డిపోకు చెందిన బస్సు కండక్టర్ తన బస్సులో నాగరం గ్రామానికి చెందిన బిల్లా రాజేశ్వరి మొగుళ్ళపల్లి జమ్మికుంట బస్సు పరకాలలో ఎక్కి నాగారం గ్రామంలో తన పిల్లలతో దిగి తన బ్యాగును మర్చిపోవడం జరిగింది. కండక్టర్ బస్సు లో ఉన్న బ్యాగును గమనించి పరకాల డిపో మేనేజర్ కు సమాచారం ఇచ్చి బాధితులకు తమ బ్యాగును అప్పచెప్పి తన నిజాయితీని చాటుకున్నారు. ఆ బ్యాగులో 30 వేల నగదు, మూడు తులాల బంగారం, 20 తులాల వెండి తో పాటు ఒక మొబైల్ ఫోన్ ఉందని నిజాయితీగా వ్యవహరించిన బస్ కండక్టర్ సాంబయ్యను డిపో మేనేజర్ అభినందించారు.



## యువతకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్**



శాంతి భద్రతల సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు " పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా. ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20 వతేదీ సాయంత్రంలోగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ పిఆర్వో కి అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 ,8 సైజ్ ఫోటోలను ,షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యెక్క పూర్తి వివరాలతో అందజేయలని,జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 87126 56431 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.

## అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం



**వేములవాడ, జై భీమ్ న్యూస్**

వేములపడ పట్టణంలో నేడు ఏడు రోజుల సద్దుల బతుకమ్మ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి మూలవాగులోని బతుకమ్మ ఘాటుపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వైస్ చైర్మన్ బింగి మహేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..వేములపడ పట్టణంలో నేడు ఏడు రోజుల సద్దుల బతుకమ్మ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి మూలవాగులోని బతుకమ్మ ఘాటుపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వైస్ చైర్మన్ బింగి మహేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రాజనీతి శాస్త్రంలో రాజుకు డాక్టరేట్



- **ముసుకు రాజును అభినందించిన పలువురు అధ్యాపకులు ,పరిశోధకులు,**
- **గ్రామీణ ప్రాంతానికి చెందిన రాజు డాక్టరేట్ సాధించడం అభినందించి విషయం.**
- **డాక్టరేట్ బహుకరించిన విభాగానికి రుణపడి ఉంటాను.**

**హన్మకొండ (కాకతీయ) జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వద్యాలయంలో ముసుకు రాజు డాక్టరేట్ సాధించారు.అంతర్జాతీయ సంబందాలపై విశ్లేషణ పరిశోధన కొనసాగించిన రాజనీతి శాస్త్ర పరిశోధక విద్యార్థి ముసుగు రాజుకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. మారుమూల ప్రాంతానికి చెందిన రాజు డాక్టరేట్ సాధించడం గర్వకారణం పట్టుదలతో పరిశోధనను పూర్తిచేసి సమర్పించిన పరిశోధన పత్ర అంశం "ఇండియా అండ్ చైనా అస్ ఎమర్జింగ్ పవర్స్: థి చైంగింగ్ గ్లోబల్ ఆర్డర్ ఏ కేస్ స్టడీ అంశంకు గానూ డాక్టరేట్ ప్రకటించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నరసింహాచారి తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ముసుకు రాజు రాజనీతి శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ బద్దంరెడ్డి సంజీవరెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తిచేసిన తీతీస్ సమర్పించిన రాజుకు డాక్టరేట్ ప్రదానం చయభడటం గర్వకారణం. డాక్టరేట్ సాధించిన ముసుకు రాజును రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, బిఓఎస్ డాక్టర్ కృష్ణయ్య, ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ వీరన్న, డాక్టర్ హరిప్రసాద్, డీన్ ప్రొఫెసర్ తాళ్ళపెల్లి మనోహర్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కిషోర్, పరిశోధక విద్యార్థులు తాళ్లపెల్లి నరేష్, సుమన్, రమేష్, అధ్యాపకులు కృష్ణ, సోలేటి లక్ష్మీనారాయణ, సారంగపాణి అభినందించారు.

# డ్యూటి మీట్ పోటీల ద్వారా వృత్తిలో నైపుణ్యం సాధించవచ్చు



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

డ్యూటీ మీట్ పోటీల్లో పాల్గోనడం ద్వారా పోలీస్ అధికారులు తమ వృత్తిలో మరింత రాణించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల రెండురోజల పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయములో నిర్వహించిన జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో విజయం సాధించిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పతకాలను బహుకరించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ కమిషనరేట్, ఖమ్మం,కమిషనరేట్,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ఈ నెల మూడవ తేది నుండి మూడు రోజుల పాటు వరంగల్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో నిర్వహించబడ్డాయి. అధికారులు రోజువారి నిర్వహించే విధులుకు సంబంధించి 18 విభాగాల్లో పోటీలను నిర్వహించి విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలనుఅందజేసారు. ఈ పోటీల్లో రాణించిన అధికారులన హైదరాబాద్‌లో ఈ నెలలో జరిగే తోలి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు పోటీలో పాల్గోన్నాంటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వృత్తిలో నైపుణ్యం సాధించడం ద్వారా నేరస్థులను గుర్తించడం సులభం కావడంతో పాటు నిందితులకు శిక్షలు పడుతాయని, ఆలగే బాధితులను న్యాయం చేసినవారమవుతామని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు అనంతయ్య, సురేంద్రతో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ఐలు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# పూలను పూజించే గొప్ప పండుగ



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకుని గొప్ప పండుగ బతుకమ్మ అని కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, 4వ తరగతి ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన పండుగ, సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అని, తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. దేశంలో పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోని ఉందని తెలిపారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, జిల్లా అధికారులు రామ్ రెడ్డి, డాక్టర్ వెంకటరమణ, హైమావతి, నీరజ, కౌసల్య, పుష్పలత, భాగ్యలక్ష్మి, కల్పన, సత్యవాణి, సౌజన్య, ఉమారాణి, మెప్మా రేణుక, సంధ్యారాణి, అనురాధ, పార్థసారధి, డాక్టర్ బాలకృష్ణ,రాజ్ కుమార్, రియాజ్, టీజీవోస్ బాధ్యులు ఫణికుమార్, శ్రీకాంత్, టీఎన్జీఓఎస్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి సదానందం, అసోసియేట్ అధ్యక్షులు హేమా నాయక్, జిల్లా బాధ్యులు గద్దల రాజు, వంశీ, దుర్గారావు, మధుచంద్ర, రమాదేవి, సౌజన్య, రజనీకాంత్, శ్రీనివాస్, రామకృష్ణ, చిరంజీవి, గణేష్, కిరణ్ కుమార్, రాజేష్, కుమార్, రఘు, నాల్గవ తరగతి ఉద్యోగులు భాను ప్రకాష్, మల్లేశం, మనీలా తదితర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, (జై భీమ్ న్యూస్)**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మంగళవారం ఆయన జన్మదినం సందర్భంగా ఆయన నివాసం వద్ద జనజాతరను తలపించే లా అభిమానులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కంటిస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి,ఎన్ఎంసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి ఆయన చేత 51కొబ్బరికాయలు కొట్టించి ఏలూరి సత్య (నాని)మొక్కు చెల్లించారు.బ్రాహ్మణ సంఘం సభ్యులు వేద ఆశీస్సులు అందించగా మస్లిం పెద్దలతో పాటు గా,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.రామచంద్రనాయక్, గిరీష వారి బృందం చే ఆయన పేరుతో ప్రత్యేక పాటను రూపొందించి జన్మదినకానుకగా ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక్షంగా సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరగాలి



**కూకట్‌పల్లి, జై భీమ్ న్యూస్**

దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ హనుమంతా రావు సూచనలమేర బాలానగర్ డివిజన్ పరధిలోని దుర్గ మత దసరా నవరాత్రి నిర్వాహకులతో, డీజే సౌండ్ నిర్వహకులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక బాలానగర్ పోలీస్టేషన్లో ఏర్పాటు చేసినా కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ పరధిలోగాలా వివిధ కాలనీల నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, డీజే, సౌండ్ ఆపరేటర్లతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద, నిమజ్జనంలో డీజే సౌండ్ సిస్టమ్ నిషేధం అని కఠినంగా సూచించారు. పై హెచ్చరికలను ఉల్లంఘించిన వారిపై చట్ట పర్యచర్యలు ఉంటాయని హెచ్చరించారు.మైక్ ఏర్పాటుకు నిర్వాహకులు మీ సేవలో చలానా చెల్లించి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకొని తాగు అనుమతులు పొందాలన్నారు. ఈ సమావేశంలో బాలానగర్ సీఐ నరసింహ రాజు, జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్, సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు, జగద్గిరిగుట్ట డిఐ అంజయ్య, ఎస్ఐలు హాజీ మియా, రామనారాయణ, సాయి కృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను ఊరికే చెరుకోలేం

మొదటిపేజీ తరువాయి

లిఖించి గౌరవిస్తుందన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాల్ని బలిగా అర్పించిన మహనీయుల త్యాగాలకు నేటి భారతదేశంలో విలువలు లేవన్నారు. పైకి గౌరవించడం లోన విమర్శించడం సోషల్ మీడియా "అడ్డా" దానికి అండగా నిలవడం బాధ్యతాయుతమాని ప్రశ్నించారు. భారతదేశం పరిపూర్ణ రాజకీయ శక్తిగా ఎదిగించబడి పార్టీలుగా ప్రాంతాలుగా విభాగింపబడి పాలించబడుతుండడం బాధించదగ్గ విషయం అన్నారు. స్వార్థం ముదిరిపోతున్న సమాజంలో స్వచ్ఛమైన మనుషులకు స్థానం కరువైందన్నారు. సోషల్ మీడియాలలో తబ్బుబ్బిపోయే అంశాలపైన ఇష్ట గోష్టి కామెంట్స్ పై సమాజం తప్పుడు మార్గంలో పయనిస్తుందన్నారు. మేధావులు కూడా సమాజంలో జరుగుతున్న పరిస్థితులను అధ్యయనం చేయలేకపోవడం అవగాహనకు రాకపోవడం బహిరంగంగా సమాజాన్ని ప్రభావితం చేయలేకపోతున్నారన్నారు. నేనొక్కడినే అనుకొకపోతే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసేవారా అని విశ్లేషించారు. గొప్పవాళ్ళంగా ఎదగాలంటే ఎంత ఎదిగితే అంత తగ్గించుకోవాలన్నారు. ప్రతిభ, పలుకుబడి,పదవులు, వ్యక్తిగత సామర్థ్యాన్ని ప్రభావితం చేయలేవన్నారు. గొప్ప వ్యక్తులుగా నిలిచిపోవాలంటే కఠోరంగా శ్రమిస్తూ ఎంచుకున్న లక్ష్యాల పట్ల సమకూర్చుకున్న మార్గాలలో త్యాగధనులుగా వెలుగొందాల్సిందే అన్నారు. కఠినంగా ఎంచుకున్న మార్గాల పట్ల ఎన్నో అవమానాలను నిందలను భరిస్తూ ముందుకు సాగాలన్నారు. విశ్వాసంతో పనిచేసినప్పుడు విజయం తప్పకుండా వరిస్తుందని నమ్మడం గొప్పతనం అన్నారు. సమాజాన్ని ప్రభావితం చేయలేని లక్ష్యాలు ఉన్నతమైన వ్యక్తులు ఎంచుకోవడంలో పూర్తిగా నిరుపయోగమే అన్నారు. సమాజంలో నటించడం సమాజాన్ని ప్రలోభాలకు గురిచేయడం దురుసుగా ప్రవర్తిస్తూ దాటివేయడం లాంటివి సర్వసాధారణంగా మారిపోయినాయన్నారు. కులాలను గౌరవించడం మతాలలో సమానత్వాన్ని పెంపొందించడం సాధ్యమయ్యే పనేనా అంటూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తున్నారు. పార్టీల అభివృద్ధి కోసం లక్ష్యమెంచుకొని పాటుపడుతున్న నాయకులు సమాజ శ్రేయస్సు పట్ల అంకితభావంతో ఎందుకు పనిచేయడం లేదన్నారు. దేశ రాజకీయాల్లో నవీనమైన మార్పు సంభవించకపోతే ఉన్నతమైన రాజకీయ లక్ష్యం దిగజారిపోక తప్పదన్నారు. పేదవాడు ఆకలికి ఏడుస్తుంటే ఉన్నోడు డబ్బును దుర్భరాలకు వాడుతున్నారన్నారు. అత్యధికంగా ధనాన్ని సంపాదించుకున్న వ్యక్తులు డబ్బుని ఏం చేయాలో తోచక వ్యసనాలకు వాడుతున్నారని పూర్తిస్థాయిలో విమర్శించారు.

**ఎవరి లక్ష్యం గొప్పది**

యావత్ భారత దేశంలో పేదవాడు కూడుకు... లేనోడు గూడుకు నోచుకున్నానాడే రాజకీయ ప్రభావం సత్ఫలితాలను ఇవ్వగలుగుతుందని బలంగా విశ్వసించే వ్యక్తుల్లో తను ఒకరినన్నారు. కుట్రలు పన్నుతున్న రాజకీయ నాయకులు మెప్పుకోసం లక్ష్యసాధనలను సమాజ భాగోగులను ప్రశ్నిస్తుండడం మంచిది కాదన్నారు. మహనీయుల చరిత్ర కాల పరిమితుల పరిధివల్ల చేరువైంది కాదన్నారు. ఎంచుకున్న లక్ష్యం నెరవేర్చు కొరకు ఎనుకట జీవితాలు మొత్తం త్యాగం చేసుకోగలిగిన పరిస్థితులను పసిఘట్టాలన్నారు. ఒక్క రోజుతో ప్రారంభమయ్యే లక్ష్యం పూర్తయ్యే వరకు నెరవేర్పు లక్ష్యంగా ముగించబడాలన్నారు. టైంపాస్ కోసం ప్రజల జీవితాలతో చెలగాటాలు ఆడడం కూడా కొంతమంది మహనీయుల తరీకగా భావించుకుంటూ అదేపనిగా లక్ష్యం అనుకొని గిరిగేసుకున్న చెడు మార్గాలను సమాజంపై రుద్దడం కోసం సోషల్ మీడియాను కోట్లు పెట్టి కొంటున్నారన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడ్డల లక్ష్యం ఎంతో గొప్పదన్నారు. మనిషి జీవితంలో మార్పు అనివార్యమైనప్పుడు అట్టి మార్పు సమాజ బాగోగు కొరకు మాత్రమే పరిమితమై ఉండాలన్నారు. కఠోరంగా శ్రమలనేదురుకొని ,కష్టాలను నిలదొక్కుకొని, కరువును భరించి ,కేసులు మోసి , జైలపాలై, నిందలు ఎదుర్కొని,జీవితంలో ఎందుకు పనికిరామనే స్థితి నుండి ఉన్నతమైన స్థాయికి ఎదిగిన మహనీ యులను అగౌరవపరచుకోకవడం అమర్యాదన్నారు. వ్యక్తుల స్వార్థం కోసం రాజకీయాలను వాడుకొని, అధికారాన్ని వాడుకొని, ప్రజాస్వామ్యాన్ని వాడుకొని, ఉన్నతమైన వాళ్ళమని ప్రభావిత పరుచుకోవడం ఎంతటి దుర్లభమన్నారు. లక్ష్యం గురివైపు పయనిస్తూ సమాజాన్ని శాసించగలిగినాడే వ్యవస్థలలో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. అవసరాల కోసమో అక్కరల కోసమో మానవ జీవిత వ్యక్తిగత లక్ష్యం ఉండొదన్నారు. ఉన్నతమైన అధికారిని చూసి అధికారం గర్వపడాలన్నారు. రాజకీయ నాయకుని చూసి రాజకీయం తలెత్తుకోవాలన్నారు. వ్యాపారస్తులను చూసి పేదవాడు మెచ్చుకోవాలన్నారు. జర్నలిస్టులను చూసి ధైర్య సాహసం కూడా జడుచుకోవాలన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి వ్యక్తిలో ఒక లక్ష్యం ఉంటుంది ఆ లక్ష్యం వ్యక్తి గత ఎదుగుదలతో పాటు సమాజాన్ని శాసించే రీతిలో పదికాలాల పాటు పదిలంగా నిలిచిపోయేదిగా ఉండాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాల కోసం రాత్రింబగళ్లు కుస్తీ పోరాటాలు చేస్తూ అటు ప్రభుత్వాలు ఇటు అధికారులు కఠినంగా సాహసం చేయగలిగితే సమాజా విలువనిచ్చిన వారమౌతామన్నారు. సమాజాన్ని ప్రభావితం చేస్తూ ఎంచుకోబడుతున్న ప్రతి లక్ష్యం ప్రారంభంలో అవమానాలను,నిందలను, దూషణలను, ప్రలోభాలను, దాడులను, కుట్రలను, హేళణలను ఎదుర్కొన్నప్పుడే గట్టిగా పునాదులు వేయబడి లక్ష్యచ్ఛేదనను చేరుకోగలమన్నారు. మంచి లక్ష్యాలను ఎంచుకుందాం మంచి మార్గంలో నడుద్దాం. అందరూ నీతులు వల్లించే వాళ్ళే ఐతే పోరాడేది ఎవరన్నారు. పోరాడేవానికి లక్ష్యం ఉంటుంది ఆ లక్ష్యానికి మార్గం ఉంటుంది ఆ మార్గం గమ్యాన్ని చేరుస్తుంది ఆ గమ్యం సమాజాన్ని ప్రభావితం చేస్తూ పదికాలాలపాటు నిలిచేదిగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకున్న మార్గాన్ని చేరువచేస్తూ గౌరవాలను కీర్తి, ప్రతిష్టలను చేకూర్చగలవన్నారు.

# అట్టహాసంగా జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుక..

**జై భీమ్ న్యూస్ డెస్క్ :**

జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో రాష్ట్రపతి సత్కరించారు. జాతీయ అవార్డు గ్రహీతలకు అభినందలు తెలిపారు. అనంతరం బెస్ట్ చైల్డ్ అవార్డు శ్రీపత్‌కు దక్కింది. తన పుట్టిన రోజునే బెస్ట్ చైల్డ్ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నాడు. ఏఆర్ రెహమాన్‌కి జాతీయ చలనచిత్ర పురస్కారం లభించింది. అయితే, రెహమాన్‌కి ఏడో జాతీయ చలనచిత్ర పురస్కారం కావడం విశేషం. పొన్నియన్ సెల్వన్ -1 చిత్రానికి బ్రహ్మాస్త్ర చిత్రానికి రజత కమలం అవార్డు, ఉత్తమ హిందీ చిత్రం గుల్‌మొహర్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా రాహుల్ వీ చిట్టెల అవార్డును అందుకున్నారు. అవార్డుల వేడుకలో గుల్‌మొహర్ చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించగా.. అవార్డును నటుడు మనోజ్ బాజ్‌పాయ్ అవార్డును రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. ఇక ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యమేనన్ '(తిరుచిత్రబలం), ఉత్తమ నటిగా మానసి ఫరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డులను అందుకున్నారు.

ఉత్తమ తెలుగుచిత్రం (కార్తికేయ2)




నుంచి దర్శకుడు చందూ ముండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ అందుకున్నారు. కోవిడ్ 19 కారణంగా అవార్డులు ఆలస్యమైన విషయం తెలిసిందే. మలయాళ చిత్రం అట్టం ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు దక్కింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సమంతపై సంచలన వ్యాఖ్యలు

**జై భీమ్ న్యూస్ సినిమా :**

ప్రస్తుతం టాలీవుడ్‌లో సమంత పేరు మారుమోగుతోంది. మరీ ముఖ్యంగా తెలంగాణ మినిస్టర్ కొండా సురేఖ .. మాజీ మంత్రి, బీఆర్ఎస్ లీడర్ కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ అక్కినేని ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సమంత పేరు హాట్ టాపిక్ అయింది. ఆ తర్వాత సమంతకు కొండా సురేఖ క్షమాపణలు చెప్పిందనుకోండి. అయినా కూడా సమంత విడాకులకు కారణం ఏమిటని, ఇంత వరకు ఎందుకు బయట పెట్టలేదనే విషయాన్ని కొండా సురేఖ గుచ్చి గుచ్చి మీడియా ముందు చెప్పడంతో.. ఇంకా టాపిక్ వైరల్ అవుతూనే ఉంది. ఇక ఇప్పుడు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సమంతపై చేసిన వ్యాఖ్యలు మరింతగా వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యల వివరాల్లోకి వెళితే.. కొన్నాళ్లుగా సమంత టాలీవుడ్‌ని వదిలి బాలీవుడ్‌లోనే సినిమాలు చేస్తుంది. ముంబైలోనే ఎక్కువగా దర్శనమిస్తోంది. దీంతో ఆమె అభిమానులు నిరాశకు లోనవుతున్నాయి. అలాగే దర్శకులు కూడా సమంత విషయంలో వెనకడుగు వేస్తున్నారు. కారణం ఆమె హెల్త్ ప్రాబ్లమ్ ఒకటి అయితే.. రెండోది ఆమె టాలీవుడ్‌లో సినిమాలు చేస్తుందా? లేదా? అనేది క్లారిటీ లేకపోవడం. అందుకే తాజాగా హైదరాబాద్‌లో జరిగిన 'జిగ్రా' అనే ప్రీ రిలీజ్ వేడుకకు గెస్ట్‌గా హాజరైన త్రివిక్రమ్ శ్రీనివాస్, ఇదే వేడుకకు మరో గెస్ట్‌గా హాజరైన సమంతపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. 'తమిళం, తెలుగు, మలయాళం, హిందీ ఇలా అన్ని చిత్ర పరిశ్రమల్లోనూ అభిమానగణం ఉన్న నటులలో రజనీకాంత్ తర్వాత సమంతే ఉంటారు. సమంత 'ఏం మాయ చేసావే' మూవీ నుంచే హీరో. అప్పటి నుంచే సమంతకు బన్నీ కూడా అభిమాని. స్త్రీలకు వేరే శక్తి అక్కరలేదు. స్త్రీనే ఓ శక్తి. అందుకే నవరాత్రులు అంటూ స్త్రీలను పూజించుకుంటున్నాము. సమంత ముంబైలోనే కాకుండా.. హైదరాబాద్ కూడా అప్పుడప్పుడు రావాలని కోరుకుంటున్నాను. మీరు హైదరాబాద్‌లో లేరని, మీరు చేయడం లేదని మేం మీకు కథలు రాయడం లేదు. మీరు నటిస్తానంటే



మేం రాస్తాం. 'అత్తారింటికి దారేది' లాగా సమంత కోసం 'హైదరాబాద్‌కు దారేది' అని అనాలేమో. అందరూ సమంత హైదరాబాద్ రావాలని ట్రెండ్ చేయాలి. ఆమె మళ్లీ తెలుగు సినిమాలలో కంబ్యాక్ ఇవ్వాలని కోరుతున్నాను" అన్నారు. త్రివిక్రమ్ ఇలా మాట్లాడుతుంటే.. హాజరైన వారంతా తమ క్లాప్స్‌తో సమంతకు తమ వినతిని తెలియజేశారు.ఆ రోజు ఇండస్ట్రీని పట్టించుకోలేదు.. ఈ రోజు నీ వెంటే ఇండస్ట్రీ.. తేడా తెలిసిందా నాగ్ అంతకు ముందు సమంత మాట్లాడుతూ.. "హీరోయిన్స్‌గా మాకు ఓ బాధ్యత ఉంటుంది. మా సినిమాలు చేసే అమ్మాయిలకు ఎవరి కథలో వారే హీరో అనే విషయాన్ని గుర్తుచేయటం. ఆలియా భట్ ఆ విషయాన్ని తన సినిమా ద్వారా గుర్తు చేసింది. రానా నాకు బ్రదర్ లాంటివాడు. అతని లాంటి బ్రదర్ ప్రతి అమ్మాయికి ఉండాలి. తెలుగు వారి ప్రేమ వల్లే ఎదిగాను. నాకు జిగ్రాస్ అంటే నా అభిమానులే.." అని చెప్పుకొచ్చింది.



# రాజేంద్రప్రసాద్‌కు తలసాని పరామర్శ

**జై భీమ్ న్యూస్ సినిమా :**

కుమార్తెను కోల్పోయి తీవ్ర దు:ఖంలో ఉన్న సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్‌ను తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. కూకట్ పల్లి హిందూ విల్లాస్‌లోని రాజేంద్రప్రసాద్ నివాసానికి వెళ్లిన తలసాని శ్రీనివాస్ యాదవ్.. గాయత్రి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. రాజేంద్రప్రసాద్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజేంద్రప్రసాద్‌ని తలసాని పరామర్శించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోతో పాటు మరో వీడియో కూడా సోషల్ మీడియా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో రమాప్రభతో పాటు మరికొందమంది నటీమణులు రాజేంద్రప్రసాద్‌ను ఓదార్చుతున్నారు. వారిని చూసి ఒక్కసారిగా రాజేంద్రప్రసాద్ కన్నీటి పర్యంతమయ్యారు. ఇలా జరుగుతుందని, తన కుమార్తె తనని వదిలి వెళ్లిపోతుందని అస్సలు ఊహించలేదంటూ రాజేంద్ర ప్రసాద్ బాధపడుతుంటే.. అతనని చూసిన ఆ నటీమణులు కూడా ఏడ్చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో కూడా సోషల్ మాధ్యమాలలో బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియోలను చూసిన నెటిజన్లు.. ఈ కష్టం ఏ తండ్రికీ రాకూడదంటూ..

రాజేంద్రప్రసాద్ కుమార్తె ఆత్మకు శాంతి చేకూరాలని కామెంట్స్ చేస్తున్నారు. టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ ఇంట విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. నటకిరీటీ రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి (38) గుండెపోటుతో చనిపోయారు. శుక్రవారం రాత్రి కార్డియాక్ అరెస్టుతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో గాయత్రి కన్నుమూశారు. ఆమెకు తీవ్ర గ్యాస్ట్రిక్ సమస్య రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కి తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూనే ఆమె హార్ట్ ఎటాక్‌కు గురై కన్నుమూశారు. రాజేంద్ర ప్రసాద్‌కు ఒక





కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. బిడ్డ మరణంతో వారి ఇంట్లో తీవ్ర విషాదం నిండింది. గాయత్రి మృతిని తట్టుకోలేక రాజేంద్రప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. టాలీవుడ్‌కి చెందిన ప్రముఖులెందరో రాజేంద్రప్రసాద్ ఆయన కుటుంబాన్ని పరామర్శించిన విషయం తెలిసిందే.

# నాంపల్లి కోర్టుకు నాగార్జున



**జై భీమ్ న్యూస్ సినిమా :**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు అక్కినేని నాగార్జున వేసిన పిటిషన్‌పై నాంపల్లి మనోరంజన్ కోర్టులో సోమవారం విచారణ జరిపిన విషయం తెలిసిందే. నాగార్జున తరపున వాదనలను సీనియర్ కౌన్సిల్ అశోక్ రెడ్డి వినిపించారు. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలని మంగళవారం నమోదు చేయాలని నాగార్జున తరపున న్యాయవాది అశోక్ రెడ్డి కోరారు. దీంతో కోర్ట్ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. మంగళవారం పిటిషనర్ నాగార్జున స్టేట్మెంట్ రికార్డ్ చేస్తామని కోర్ట్ తెలిపింది. దీంతో నాగార్జున ఈరోజు కోర్ట్?కు హాజరయ్యారు. అనంతరం కోర్టు నాగార్జున వాంగ్మూలం కోరింది. దీంతో ఆయన మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల ద్వారా తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని కోర్టుకు తెలియజేశారు. కేవలం పొలిటికల్ మైలేజి కోసమే ఆమె ఈ వ్యాఖ్యలను చేశారని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. దీంతో కోర్టు ఆయన వాదనలను రికార్డ్ చేసింది. తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ.. హీరో నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఇప్పటికే సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపగా.. తాజాగా హీరో నాగార్జున నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంత్రి సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది.

# హర్ష సాయికి మద్దతు తెలిపిన ఫిల్మ్ క్రిటిక్ అరెస్ట్

**జై భీమ్ న్యూస్ సినిమా :**



ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి కేసులో రోజుకో ట్విస్ట్ సంచలనం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే ఈ యూట్యూబర్‌పై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు విడుదల చేశారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఓ సినీ క్రిటిక్ యూట్యూబ్‌లో వరుసగా వీడియోలు చేస్తున్నాడు. అలాగే ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన అనేక వివాదాస్పద ఘటనలపై వీడియోలు చేస్తూ.. యూట్యూ బ్‌లో ట్రెండ్ అవుతున్నాడు. అయితే ఈ ప్రసారాలలో ఫేక్ న్యూస్ ఎక్కువ ఉండటంతో పాటు నేరస్థులకు మద్దతు తెలుపుతున్నట్లు ఉందని పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. అంతేకాకుండా ఆయన జుగుప్సాకరమైన ఫోటోలు, నీచమైన కామెంట్స్ చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇంతకీ ఆ ఫిల్మ్ క్రిటిక్ ఎవరంటే.. దాసరి విజ్ఞాన్.. ఎప్పుడు వివాదాస్పద అంశాలపై యూట్యూబ్ లో విశ్లేషణలు చేస్తుంటారు. కవిత లిక్కర్ స్కాం కేస్ నుండి తాజా కొండా సురేఖ ఎపిసోడ్ వరకు అంతా కవర్ చేశారు. అయితే కవర్ చేయడం పర్వాలేదు.. కానీ అసత్య ప్రచారాలు, జుగుప్సాకరమైన ఫోటోలు, నీచమైన కామెంట్స్ చేస్తూ సినీ, రాజకీయ సెలబ్రిటీల ప్రైవసీకి భంగం కలిగిస్తు న్నారు. మరోవైపు హర్ష సాయి కేస్‌లోను బాధితురాలిదే తప్పం టూ ఫేక్ ఆడియోస్, ఫేక్ సాక్షాలు ముందు పెట్టి వీడియోస్ చేశాడు. ఈ నేపథ్యంలో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా సెక్షన్ 72, 356 (1) దీచీూ 67 2008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి హీరోయిన్లతో నిజంగానే సంబంధాలు ఉన్నాయంటూ కొన్నిఫేక్ ప్రూఫ్స్ నిజాలుగా ప్రచారం చేశారు. ఇంకా తిరుమల లడ్డూ వివాదం, నాగార్జున, కొండా సురేఖ ఎపిసోడ్ లలోను ఫేక్ న్యూస్ ప్రచారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఇలాంటి ఫేక్ ఎనలిస్ట్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని క్రెడిబిలిటీ ఉన్న సోర్స్ నుంచే వార్తలు కన్స్యూమ్ చేయడం తప్పనిసరి అని పలువురు సూచిస్తున్నారు.

## గుడ్ న్యూస్ చెప్పిన
# అక్షర్ పటేల్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
టీమ్ ఇండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గుడ్ న్యూస్ చెప్పారు. తాను త్వరలో తండ్రి కాబోతున్నట్లు వెల్లడించారు. తన భార్య మేహ పటేల్ ప్రెగ్నెన్సీ వార్తను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ మేరకు సీమంతం వీడియోను షేర్ చేశారు. తమ మొదటి బిడ్డకు స్వాగతం పలికేందుకు సద్ధమవుతున్నట్లు తెలిపారు. త్వరలో తమ జీవితాల్లోకి ఆనందం రాబోతోంది.. అంటూ వీడియోకి క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు, పలువురు సెలబ్రిటీలు అక్షర్ పటేల్ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అక్షర్ పటేల్ .. మేహ పటేల్‌ది ప్రేమ వివాహం. చాలా కాలంగా డేటింగ్ చేసిన వీరిద్దరూ.. గతేడాది జనవరి 26న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. గుజరాతీ సంప్రదాయం ప్రకారం వీళ్ల పెళ్లి జరిగింది.

## నేటి నుంచి ఆర్కిటిక్ ఓపెన్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
పారిస్ ఒలింపిక్స్ తర్వాత కొద్దిరోజులు విరామం తీసుకున్న భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, లక్ష్య సేన్ తిరిగి బ్యాడ్మింటన్ కోర్టులో అడుగు పెట్టనున్నారు. మంగళవారం (అక్టోబర్ 8) నుంచి ఫిన్‌లాండ్‌లోని వాంటా వేదికగా జరిగే ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో ఈ ఇద్దరూ పునరాగమనం చేయనున్నారు. కొత్త కోచ్‌లు అనూప్ శ్రీధర్, కొరియా దిగ్గజం లి స్యూన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న సింధు.. తొలి రౌండ్‌లో కెన డా అమ్మాయి మిచెల్లె లి తో తలపడనుంది. మరోవైపు సేన్ గతేడాది ఇండియా ఓపెన్‌లో తనను ఓడించిన రస్మస్ జెమ్కె(డెన్మార్క్)ను ఢీకొననున్నాడు. ఈ ఇద్దరితో పాటు కిడాంబి శ్రీకాంత్, మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్ వంటి స్టార్ షట్లర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

లంక చీఫ్ కోచ్‌గా జయసూర్య

కొలంబో: శ్రీలంక దిగ్గజ ఆటగాడు సనత్ జయసూర్య ఆ జట్టుకు ఫుల్ టై మ్ హెడ్‌కోచ్‌గా నియమితుడయ్యాడు. గత జూలై నుంచి ఆ జట్టుకు తాత్కాలిక హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్న జయసూర్యకు రెండేండ్ల పాటు (2026 టీ20 వరల్డ్ కప్ దాకా) పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగిస్తున్నట్టు శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) నిర్ణయం తీసుకుంది. జయసూర్య కోచింగ్‌లో లంక.. ఈ ఏడాది ఆగస్టులో భారత్‌ను వన్డేలలో ఓడించడమే గాక ఇటీవలే న్యూజిలాండ్‌తో ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌నూ క్లీన్‌స్వీప్ చేసింది.

తెలంగాణకు కాంస్యం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సై ఫాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ వేదికగా జరిగిన 34వ జాతీయ జూనియర్ త్రోబాల్ టోర్నీలో తెలంగాణకు రెండు కాంస్య పతకాలు ద క్కాయి. సోమవారం జరిగిన బాలిక ల సెమీఫైనల్లో తెలంగాణ 13-15, 9-15తో ఢిల్లీ చేతిలో ఓడింది. మరోవైపు బాలుర సెమీస్‌లో తెలంగాణ 12-15, 13-15తో ఢిల్లీపై పరాజ యం పాలైంది. ఢిల్లీ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది.

# జిమ్నాస్ట్ దీపా కెరీర్‌కు వీడ్కోలు పలికింది



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
రియో ఒలింపిక్స్‌లో త్రుటిలో పతకం చేజార్చుకొన్న జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ (31) కెరీర్‌కు వీడ్కోలు పలికింది. విశ్వక్రీడల బరిలోకి దిగిన తొలి భారత జిమ్నాస్టగా చరిత్ర సృష్టించిన దీప.. 2016 రియో క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచింది. ఎంతో క్లిష్టమైన ప్రొదునోవా వాల్ట్‌లో దీప తనదైన ముద్ర వేసింది. 'విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం వచ్చింది. ఎంతో ఆలోచించిన తర్వాత కెరీర్‌కు గుడ్‌బై చెప్పాలనుకొంటున్నా. ఏదో ఒకరోజు కోచ్‌గా తిరిగి రావచ్చు లేదా భవిష్యత్ జిమ్నాస్టలకు మద్దతుగా తెరవెనుకే నిలవచ్చ'ని దీప పేర్కొంది. అగర్తలాకు చెందిన కర్మాకర్ ఆరేళ్ల వయసు నుంచే జిమ్నాస్టిక్స్‌లో శిక్షణ ఆరంభించింది.

'వాల్ట్ ఆఫ్ డెత్'గా పిలిచే ప్రొదునోవా వాల్ట్ ఫీట్ చేసే ప్రపంచంలోని ఐదుగురు జిమ్నాస్టల్లో దీప కూడా చోటు సంపాదించింది. 2014 కామన్వెల్త్ క్రీడల్లో కాంస్య పతకంతో ఆమె ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత 2015 ఆసియా చాంపియన్‌షి ప్సలో కాంస్యం, 2015 వరల్డ్ చాంపియ న్‌షిప్సలో ఐదో స్థానంలో నిలిచింది. 2016 రియో ఒలింపిక్స్‌లో 0.15 పాయింట్ల తేడాతో పతకం చేజార్చుకొని నాలుగో స్థానంలో నిలిచింది.

2018లో తుర్కియేలో జరిగిన ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్‌కప‌లో స్వర్ణం నెగ్గిన దీప.. అంతర్జాతీయ ఈవెంట్‌లో పసిడి సాధించిన తొలి భారత జిమ్నాస్టగా చరిత్ర సృష్టించింది. అదే ఏడాది జర్మనీలో జరిగిన వరల్డ్‌కపలో కాంస్యం, 2021 ఆసియా జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్సలో స్వర్ణం నెగ్గింది. అయితే, 2021 అక్టోబరులో డోపింగ్‌లో పట్టుబడిన కర్మాకర్‌పై రెండేళ్ల నిషేధం విధించారు. 2023లో నిషేధం తొలగినతర్వాత పునరాగమనం చేసినా ఆశించినరీతిలో ప్రదర్శన కనబర్చలేక పోయింది. ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ, ఖేల్‌రత్న, అర్జున అవార్డులతో సత్కరించింది.

# ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ వరుసగా రెండో విజయాలు

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది. గ్రూప్–బీలో షార్జా వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లీష్ జట్టు 7 వికెట్ల తేడాతో గెలిచి సెమీస్ అవకాశాలను మరింత పటిష్టం చేసుకుంది. సౌతాఫ్రికా అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ విఫలమై ఈ టోర్నీలో తొలి అపజయాన్ని మూటగట్టుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసింది. ఆ జట్టు సారథి లారా వోల్వార్డ్ (39 బంతుల్లో 42, 3 ఫోర్లు) మరోసారి కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా ఆల్‌రౌండర్ మరిజన్నె కాప్ (26) ఆఖర్లో వేగంగా ఆడింది. స్వల్ప ఛేదనను ఇంగ్లండ్.. 19.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆల్‌రౌండర్ సీవర్ బ్రంట్ (36 బంతుల్లో 48 నాటౌట్, 6 ఫోర్లు) రాణించగా గత




మ్యాచ్‌లో మాదిరిగానే ఓపెనర్ వ్యాట్ హాడ్జ్ (43 బంతుల్లో 43, 4 ఫోర్లు) మరో కీలక ఇన్నింగ్స్ ఆడింది. రెండు వికెట్లు తీసిన సోఫీ ఎకిల్‌స్టోన్ (2/15)కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న షార్జాపై టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న లారా వోల్వార్డ్ ఎంత తప్పు చేసిందో అర్థం కావడానికి ఆ జట్టుకు పెద్దగా టైమ్ పట్టలేదు. సోఫీ ఎకిల్‌స్టోన్, చార్లీ డీన్, అలీస్ క్యాప్సీ వంటి నాణ్యమైన స్పిన్నర్లు కలిగిన ఇంగ్లండ్ ఆది నుంచే సఫారీలను కట్టడి చేశారు. బంతికో పరుగు చొప్పున ఆ జట్టు ఇన్నింగ్స్ సాగింది. ఓపెనర్ బ్రిట్స్ (13) డేనియల్ గిబ్సన్‌కు క్యాచ్ ఇచ్చింది. మధ్య ఓవర్లలో స్పిన్నర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో సౌతాఫ్రికాకు పరుగుల రాక కష్టమైంది. 7 నుంచి 12వ ఓవర్ మధ్య సౌతాఫ్రికా 5 ఓవర్లలో 23 రన్స్ మాత్రమే చేయగలిగింది. 15 ఓవర్లలో ఆ జ ట్టు స్కోరు 85/2గా ఉన్నప్పటికీ చివరి ఓవర్లలో కూడా పరుగుల రాక గగనమవడంతో సౌతాఫ్రికా తక్కువ స్కోరుకే పరిమితమైంది. స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ ఛేదనలో ఇంగ్లండ్ సైతం తడబడింది. కాప్ వేసిన తొలి ఓవరే మెయిడిన్ అయింది. తనే వేసిన 5వ ఓవర్లో కాప్.. బౌచర్ (5)ను ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పం పింది. 5 ఓవర్లలో ఇంగ్లండ్ చేసిన స్కోరు 16 పరుగులే. కానీ అలీస్ క్యాప్సీ (19) మూడు ఫోర్లు కొట్టి ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చింది. కానీ క్యాప్సీ.. డి క్లర్క్ బౌలింగ్‌లో ఆమెకు రిటర్న్ క్యాచ్ ఇచ్చింది. వికెట్లు కోల్పోయినా.. సీవర్, వ్యాట్ హాడ్జ్ మూడో వికెట్‌కు 64 పరుగులు జోడించి ఇంగ్లండ్‌ను గెలుపు తీరాలకు చేర్చారు.